18వ వసంతంలోకి..
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
మంగళవారం 12 నవంబరు 2024
పేజీలు 8



# సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

## రాష్ట్ర బడ్జెట్‌పై ఎంపి మాగుంట

సూర్యప్రతినిధి, ఒంగోలు

రాష్ట్ర శాసనసభలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్ధిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ 2024-25 సంవత్సరానికి రూ. 2.94 లక్షల కోట్లతో ప్రవేశపెట్టిన పూర్తిస్థాయి వార్షిక బడ్జెట్‌లో సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేశారని ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. వ్యవసాయ రంగానికి రూ. 43,402 కోట్లతో ప్రత్యేక బడ్జెట్‌తో పాటు మిగతా రంగాలకు కూడా బడ్జెట్‌లో సముచిత స్థానం కల్పించారు. సంకీర్ణ ప్రభుత్వానికి ప్రజలు ఇచ్చిన అపూర్వమైన తీర్పుకనుగుణంగా ముఖ్యంగా ప్రజలందరికీ ఆరోగ్యం, విద్య, జ్ఞానం, నైపుణ్యం, సంపద కలుగజేయడమే మిగతా 3లో







# విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించాలి

**లార్డ్ కృష్ణ అకాడమిలో అండర్-11 బాలబాలికల రాష్ట్ర మినీ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్ ప్రారంభం**

**బాడ్మింటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచిన ఎస్పీ ఏఆర్ దామోదర్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆకాంక్షించారు. 11 సంవత్సరాల వయస్సు లోపుగల బాలబాలికలకు ప్రకాశం జిల్లా బాడ్మింటన్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మినీ బాడ్మింటన్ ఛాంపియన్‌షిప్-2024ను ఒంగోలులోని లార్డ్ కృష్ణ బాడ్మింటన్ అకాడమీలో సోమవారం ఎస్పీ ఏఆర్ దామోదర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా ప్రారంభించారు. జిల్లా ఎస్పీ కూడా కాసేపు క్రీడాకారులతో బాడ్మింటన్ ఆడి వారిని ఉత్సాహపరిచారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో ప్రకాశం, ఈస్ట్ గోదావరి, గుంటూరు, అనంతపురం, చిత్తూరు, కృష్ణ, కడప, కర్నూల్, నెల్లూరు, శ్రీకాకుళం, విజయవాడ, వెస్ట్ గోదావరి, విశాఖపట్నం జిల్లాల నుంచి బాలబాలికలు పాల్గొననున్నారు. ఇక్కడ గెలుపొందిన వారు నేషనల్ స్థాయిలో పాల్గొంటారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బాలబాలికల్లో క్రీడా ప్రతిభను వెలికి తీయడానికి ఈ ఛాంపియన్‌షిప్ ఎంతగానో దోహదపడుతుందన్నారు. పిల్లల్లో ఫిజికల్ ఫిట్‌నెస్ కోసం తల్లిదండ్రులు క్రీడలను ప్రోత్సహించాలన్నారు. క్రీడల్లో ప్రావీణ్యత సాధించేందుకు తల్లిదండ్రులు వారి పిల్లల్లో దాగి ఉన్న క్రీడా కౌశల్యాన్ని వెలికితీసేందుకు కృషి చేయాలని, క్రీడల్లో వారిని ప్రోత్సహిస్తే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను చేరుకుంటారన్నారు. బాల్య దశ నుంచే ఆటలు మిగతా 3లో






## దివ్యాంగులకు ల్యాప్ టాప్‌లు పంపిణీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఏపీ విభిన్న ప్రతిభావంతుల వయోవృద్ధుల సహాయ సంస్థ ద్వారా గ్రాడ్యుయేషన్ దివ్యాంగులకు ల్యాప్ టాప్ లను జిల్లా కలెక్టర్ ఉచితంగా అందజేశారు. ఏపీ డి ఎ ఎస్ సి ఏసి.జీవోవి.ఇన్ వెబ్ సైట్ లో దరఖాస్తులు చేసుకున్న ఐటిఐ, పాలిటెక్నిక్, గ్రాడ్యుయేషన్ విద్యనభ్యసిస్తున్న దివ్యాంగులందరికీ ప్రభుత్వం ఉచితంగా ల్యాప్ టాప్ లు అందజేస్తుందన్నారు. ప్రస్తుతం బాపట్ల జిల్లాలో ఆరుగురు దివ్యాంగులైన విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా రూ.35 వేలు విలువచేసే ల్యాప్ టాప్ లు మంజూరు చేసి కలెక్టర్ చేతుల మీదుగా ల్యాప్ టాప్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ సహాయ సంచాల కులు అర్చన, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాపారావును కలసిన కూటమి నాయకులు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆశీస్సులతో ఆంధ్రప్రదేశ్ అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ గా ఎన్నికైన జనసేన పార్టీ యువ నాయకులు చిలకలపూడి పాపారావును ఉమ్మడి కూటమి నాయకులు మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలియజేశారు.కలసిన వారిలో టంగుటూరి శ్రీనివాస్ రావు, బిజెపి నాయకులు నామన శివకుమార్ జనసేన పార్టీ నాయకులు మాడసాని బాలాజీ ,యాజలి తెలుగుదేశం మాజీ ఎంపీటీసీ మద్దాల ముసలయ్య, గుండ్రెడ్డి వెంకట నరసయ్య, పల్లప్రోలు ఆంజనేయులు ,మామిడాల ఏడుకొండలు ,మామిడాల హనుమంతరావు తదితరులు ఉన్నారు.

## వరద ముంపు ప్రాంతాలలో కిట్ల పంపిణీ



కొల్లూరు, మేజర్‌న్యూస్: ఇటీవల కృష్ణా నది వరద ముంపుకు గురైన ప్రాంతాలలో ముంబైకి చెందిన అమెరికాస్ హనీ వెల్ వారి సహకారంతో గుంటూరు డైసీస్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఇప్పటివరకు 2334 కిట్లను వివిధ గ్రామాలలో పంపిణీ చేయడం జరిగింది. అన్నవరపు లంక, ఆవులవారిపాలెం, క్రీస్తు లంక, పెదలంక తదితరల ప్రాంతాలకు అందజేశారు.

## హెడ్ కానిస్టేబుల్ మృతదేవానికి నివాళులర్పించిన సీఐ, ఎస్ఐ



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మార్కాపురం మండలం కొట్టాలపల్లెలో గుండెపోటుతో మృతి చెందిన కానిస్టేబుల్ వేముల మస్తాన్ మృతదేహానికి పూల మాల నివాళులు అర్పించిన సీఐ సుబ్బారావు, ఎస్సై సైదు బాబు. ఈ సందర్భంగా ఎస్పీ దామోదర్ ఆదేశాల మేరకు మస్తాన్ కుటుంబ సభ్యులకు 1.5 లక్షల చెక్కు మరియు 15వేల నగదు అందజేసిన పోలీసులు. కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని హామీ అని ఇచ్చారు.

# కూటమి ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట



అమృతలూరు(భట్టిప్రోలు)మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో సోమవారం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్లో పేదల సంక్షేమం కోసం పెద్దపీట వేశారని టిడిపి నేత గ్రేస్ ఫౌండేషన్ అధినేత డాక్టర్ ఖైతేపల్లి షాలెంరాజు అ న్నారు.రాష్ట్ర బడ్జెట్ పై విలేకరులతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలుపరిచే రీతిలో పేదల సంక్షేమం కోసం అధిక ప్రాధాన్యం ఇచ్చారని తెలియజేశారు.ఎస్సీ,బీసీ, మైనారిటీ ల సంక్షేమం కోసం దాదాపు రూ 70 వేల కోట్ల కేటాయింపులు జరిపారని గుర్తు చేశారు. వీటిలో బలహీన వర్గాల సంక్షేమం కోసం రూ 39.07 వేలకోట్లు,ఎస్సీల సంక్షేమం కోసం రూ 18.497 కోట్లు,ఎస్టీ సంక్షేమానికి రూ 7.557, మైనార్టీల సంక్షేమం కోసం రూ 4.37 6 వేల కోట్లు కేటాయింపులు జరిపారన్నారు. అదేవిధంగా వైద్య, ఆరోగ్యం,యువత ఉపాధి కల్పన అవకాశాలు మెరుగుపరిచేందుకు అధిక ప్రాధాన్యత ఇవ్వటం జరిగిందన్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిరకాల స్వప్నమైన పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణం కోసం జల వనరుల శాఖకు అధిక మొత్తంలో కేటాయింపులు చేసినట్టు షాలెం రాజ్ పేర్కొన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసే దిశగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుం దన్నారు. సూపర్ సిక్స్ పథకాలు అయినటువంటి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,తల్లికి వందనం పథకాలు ఈ బడ్జెట్ లోనే చేయడం జరుగుతుందన్నారు.రాష్ట్రంలో అద్వాన్న దశకు చేరిన రోడ్లను మెరుగుపరిచేందుకు ప్రత్యేక కార్యక్రమం తీసుకుంటుందని తెలిపారు.జనవరి మాసం నాటికి రాష్ట్రంలో గుంతలు లేని రోడ్లు ఉండాలన్నదే ప్రభుత్వం నిశ్చయమని అందుకు అనుగుణంగా నిధులు కేటాయించి రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్టు డాక్టర్ షాలేమ్ రాజ్ తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోతెలుగుదేశం ప్రభుత్వంలో పార్టీకి కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉండే విధంగా చర్యలు తీసుకుంటున్నారని అందుకు మొన్న ప్రకటించిన నామినేటెడ్ పదవుల జాబితానే నిదర్శనమ న్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా ఉండాలని షాలెం రాజ్ కోరారు.

# బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ విద్యాదినోత్సవం




బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాలలో జాతీయ విద్యా దినోత్సవంను ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షేక్ నజీర్ మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుడు భారత తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ప్రతి సంవత్సరం జరుపుకుంటున్నామని తెలిపారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ గొప్ప పండితుడని దేశాభివృద్ధి పట్ల ఆయనకు ఉన్న దూర దృష్టి కారణంగా ప్రాథమిక విద్య, బాలికల విద్య ,14 ఏళ్లలోపు పిల్లలకు ఉచిత విద్య అందించడం ద్వారా నిరక్షరాస్యతను నిర్మూలించడానికి దోహద పడినదని తెలిపారు. విద్యారంగానికి ఆయన విశిష్టమైన సేవలను అందించారని తద్వారా అక్షరాస్యత మెరుగుపడిందని అనగా నాడు దేశంలో 12 శాతం ఉన్న అక్షరాస్యత నేడు 77.7 శాతానికి చేరిందని తెలిపారు. కళాశాల డీన్ స్టూడెంట్ అఫైర్స్ ప్రొఫెసర్ డి నిరంజన్ బాబు మాట్లాడుతూ జాతీయ విద్యా దినోత్సవం అనేది సమానమైన, సాధికారత కలిగిన సమాజాన్ని నిర్మించడంలో విద్య నిరంతరం పోషిస్తున్న కీలకపాత్రను గుర్తు చేస్తుందని తెలిపారు .విద్యను అందరికీ అందుబాటులో ఉంచడం నాణ్యత మైన విద్య అందించడం మౌలానా అబుల్ కలాం ఆజాద్ దూర దృష్టి కి నిదర్శనం అని తెలిపారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ఆఫీసర్స్ డాక్టర్ కె.రాజేంద్ర, వై.శృతి, జి.రాజేంద్ర, లైబ్రేరియన్ యతీష్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యూనియన్ బ్యాంక్ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: యూనియన్ బ్యాంక్ కర్లపాలెం శాఖ లో 106 వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు సోమవారం మేనేజర్ కె. మానస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ మానస మాట్లాడుతూ 1973 వ సంవత్సరం లో కర్లపాలెం లో యూనియన్ బ్యాంక్ స్థాపించామని 30000 వేల మంది ఖాతాదారులతో కొనసాగుతుందన్నారు. ఖాతాదారులకు ఫౌండేషన్ దినోత్సవం పురస్కరించుకొని ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఆల్ ఇండియా యూనియన్ బ్యాంక్ ఆఫీసర్స్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ మెండు మహేంద్ర భాస్కరరావు మాట్లాడుతూ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా 1919 లో 4 బ్రాంచ్ లతో ప్రారంభమై నేటికి 8005 వందల బ్రాంచ్ లు ,9000 ఏ టి ఎమ్ లతో దేశం మొత్తం విస్తరించిదన్నారు.చిన్న వృత్తి, వ్యవసాయ దారులకు, చేతి వృత్తుల వారికి, స్వయం సహాయక సంఘాలకు,చిన్న ,పెద్ద పరిశ్రమలకు మొదలైన అనేక రంగాల వాటికి యూనియన్ బ్యాంక్ ఆర్థిక సాయం అందిస్తూ దేశ ఆర్థిక,సామాజిక అభివృద్ధికి కృషి చేస్తుంది అన్నారు.ప్రస్తుత ఎమ్ డి ,సీఈఓ మని మెక్కలాయ్ వివిధ రంగాల లో బ్యాంక్ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారు అన్నారు. సిబ్బంది కృషి తోనే బ్యాంక్ నేడు ఇంత స్థాయికి చేరుకుందన్నారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం శ్రీనివాసరెడ్డి, డిప్యూటీ మేనేజర్ భాను ,సిబ్బంది అనీషా, మనోజ్,గోపి,జగదీష్ కుమార్,రాజమోహన్ రెడ్డి,జనకమహేరాజ్, ప్రసాద్, జ్యోతి,తదితరులు పాల్గొన్నారు.

# వర్క్ షాప్‌ల ద్వారా నైపుణ్యాలను మెరుగుపరచుకోవాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల ఇంజనీరింగ్ కళాశాల (స్వయంప్రతిపత్తి) కళాశాల ఆవరణలో బ్యాచిలర్ ఆఫ్ టెక్నాలజీ స్ట్రీమ్ విద్యార్థుల కోసం ఎథికల్ హ్యాకింగ్, డిజిటల్ ఫోరెన్సిక్స్, సైబర్ సెక్యూరిటీపై 24 గంటల హ్యాకథాన్ వర్క్‌షాప్‌ను నిర్వహించి, ఐదు రోజుల పాటు అంటే 11-11-24 నుండి 15-11-24 వరకు నిర్వహిస్తోంది. హైదరాబాద్‌కు చెందిన సుప్రజా టెక్నాలజీస్‌కు చెందిన రిసోర్స్ పర్సన్‌లు ఈ వర్క్‌షాప్‌ను నిర్వహిస్తున్నారు. బాపట్ల ఇంజినీరింగ్ కాలేజీలో రెండు వర్క్‌షాపులు నిర్వాహన ప్రారంభోత్సవ కార్యక్రమంలో బాపట్ల ఎడ్యుకేషన్ సొసైటీ గౌరవాధ్యక్షుడు ముప్పలనేని శ్రీనివాసరావు మాట్లాడుతు కాలేజీ యాజమాన్యం విద్యార్థుల వర్క్‌షాప్‌ల కోసం ఖర్చుకు వెనుకాడదన్నారు, వీటి ద్వారా విద్యార్థులు నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని కోరారు. ఉపాధ్యక్షుడు-1 డి.రామమోహన్‌రావు మాట్లాడుతు పెద్ద పెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీ లే హ్యాకింగ్ కి గురి అవుతున్నాయి, అందరూ జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. ఉపాధ్యక్షుడు-2 జి.దిలీప్ కుమార్ మాట్లాడుతు ఈ వర్క్ షాప్ అవకాశం స్టూడెంట్స్ అందరూ జాగ్రత్తగా ఉపయోగించుకొని, వృద్ధిలోకి రావాలని సూచించారు. కార్యదర్శి ఎం.నాగేశ్వరరావు మాట్లాడుతు విద్యార్థులకు అవసరమైన వర్క్‌షాప్‌లు ఫ్యాకల్టీ ని, మేనేజ్‌మెంట్ దగ్గిరకు పంపమని చెప్పారు. విద్యార్థులు ఎథికల్ హ్యాకింగ్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఫోరెన్సిక్స్‌తో అనుసంధానించబడిన విభిన్న అభ్యాసాల సిద్ధాంతం, ఆచరణాత్మక అనుభవాన్ని పొందుతారని బాపట్ల ఇంజినీరింగ్ కాలేజ్ (అటానమస్) మేనేజ్‌మెంట్, ప్రిన్సిపాల్ ఇతర సిబ్బంది ఒక పత్రికా ప్రకటనలో తెలిపారు.

## కలెక్టరేట్‌లో అబుల్ కలాం ఆజాద్ జయంతి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారతరత్న జనాబ్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ 137వ జయంతి వేడుకలు, మైనారిటీల సంక్షేమ దినోత్సవ, జాతీయ విద్యా దినోత్సవము సందర్భంగా నిర్వహించిన వేడుకలలో పాల్గొని నివాళులు అర్పించారు జిల్లా కలెక్టర్ మురళి,సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, డిఆర్వో గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, మైనార్టీ సంక్షేమ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వసతి గృహానికి ఫ్యాన్లు ఇచ్చిన దాతలు



బాపట్ల, మేజర్‌న్యూస్: చీరాల నియోజకవర్గం వేటపాలెం మండలంలోని పందిళ్ళపల్లి బీసీ సంక్షేమ శాఖ వసతి గృహానికి ఆరు ఫ్యాన్లను దాతలు విరాళంగా ఇవ్వగా కలెక్టర్ చేతుల మీదుగా జిల్లా ఇంచార్జ్ బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేష్ దాసు అందుకున్నారు.

## సలగలకు శుభాకాంక్షలు తెలిపిన మాడా



కర్లపాలెం, మేజర్‌న్యూస్: బాపట్ల అర్బన్ డవలప్మెంట్ చైర్మన్ గా నియమితులైన బాపట్ల జిల్లా టీడీపీ అధ్యక్షులు సలగల రాజశేఖర్ బాబు ను మర్యాద పూర్వకంగా కలసి శాలువా పులమాలలతో తెలుగుదేశం పార్టీ నాయకులు మాడా శ్రీనివాసరావు సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో తెలుగుదేశం గ్రామ అధ్యక్షులు ముని పల్లె చిన్న తదితరులు పాల్గొన్నారు.

## అధికారంలోకి వచ్చిన వెంటనే రోడ్ల నిర్మాణం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 4 నెలల్లోనే గ్రామాలలో మౌళిక వసతులు కల్పిస్తున్నట్లు తెలుగుదేశం పార్టీ నాయకులు పిట్ల వసంతరెడ్డి తెలిపారు.కర్లపాలెం మండలంలోని యం.వి.రాజుపాలెంలో పెద్ద కాపు ఇంటి రోడ్డును ఉపాధిహామీ పథకం నిధులతో సిమెంట్ రోడ్డు నిర్మాణం చేపట్టారు.ఈ కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం ఐటిడిపి ఉపాధ్యక్షులు ఆట్ల బాల శంకర్ రెడ్డి పాల్గొన్నారు

## విద్యార్థి దశ నుంచే క్రీడల్లో రాణించాలి

మొదటి పేజీ తరువాయి ఆడటం, వ్యాయామాలు చేయుట వలన శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం చేకూరుతుందని, అనేక ఆరోగ్య సమస్యలు రాకుండా శరీరంలో రోగ నిరోధక శక్తిని పెంచుతాయని అన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఆటలు ఓటమిని భరించే శక్తిని, కష్టాన్ని ఎదుర్కొన్నే ధైర్యాన్ని ఇస్తాయన్నారు. చిన్నారులు క్రమశిక్షణతో మెలగాలని, నిత్యం నేర్చుకునే తత్వాన్ని, పోటీతత్వాన్ని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని, తల్లిదండ్రుల, గురువుల మాటలు చక్కగా వింటూ బాగా చదువుకోని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ ఛాంపియన్‌షిప్‌లో ప్రథమస్థానంలో నిలిచిన వారికి రూ.2 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన వారికి రూ. వెయ్యి చొప్పున పోలీస్ శాఖ తరుపున నగదు ప్రోత్సాహకం అందిస్తామని జిల్లా ఎస్పీ తెలిపారు. ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ కె.వి రాఘవేంద్ర, ఒంగోలు తాలూకా సిఐ అజయ్ కుమార్, ఏపి బాడ్మింటన్ సెక్రటరి అంకమ్మ చౌదరి, ఏపిబిఏ ప్రెసిడెంట్ ద్వారకానాథ్, ప్రకాశం జిల్లా అసోసియేషన్ చైర్మన్ అద్దంకి మురళీకృష్ణ, లార్డ్‌కృష్ణ బాడ్మింటన్ అకాడమి చైర్మన్ శిద్ధా సుధీర్‌కుమార్, కోచ్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట

మొదటి పేజీ తరువాయి లక్ష్యంగా బడ్జెట్ రూపొందించడం ప్రశంసనీయం. జలవనరులకు రూ. 16,705 కోట్లు, వాణిజ్యానికి రూ. 3,127 కోట్లు, ఇంధన రంగానికి రూ.8,207 కోట్లు, రోడ్లు భవనాలకు రూ.9,554 కోట్లు, యువజన శాఖకు రూ.322 కోట్లు, రక్షణ శాఖకు రూ.8,495 కోట్లు, అటవీ శాఖకు రూ.687 కోట్లు, ఎస్సీలకు రూ.18,495 కోట్లు, ఎస్టీలకు రూ. 7,557 కోట్లు, బీసీలకు రూ.39,007 కోట్లు, మైనారిటీలకు రూ.4,376 కోట్లు, మహిళ, శిశు సంక్షేమానికి రూ.4,285 కోట్లు, పాఠశాల విద్యకు రూ.29,909 కోట్లు, ఉన్నత విద్యకు రూ.2,326 కోట్లు, ఆరోగ్యానికి రూ.18,421 కోట్లు, పంచాయితీ, గ్రామీణాభివృద్ధికి రూ.16,739 కోట్లు, పట్టణాభివృద్ధికి రూ.11,490 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.4,012 కోట్లు, నైపుణ్యాభివృద్ధికి రూ. 1,215 కోట్లుతో పాటు తదితర రంగాలకు నిధులు సముచితంగా కేటాయింపు చేశారు. ప్రకాశం జిల్లాకు సంబంధించి వెలిగొండ ప్రాజెక్టు సత్వర నిర్మాణానికి అధిక ప్రాదాన్యత ఇచ్చారు. విభజనతో ఆర్థిక లోటుతో పాటు, గత ప్రభుత్వ పాలనలో అన్నిరంగాలలో బాగా వెనుకబడిన రాష్ట్ర ప్రగతి పునర్నిర్మాణానికి పాటుపడుచున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. సంక్షేమం, అభివృద్ధితో పాటు అన్ని రంగాలకు సముచిత స్థానం కల్పించిన ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ప్రత్యేక వ్యవసాయ బడ్జెట్ ప్రవేశపెట్టిన మంత్రి కె.అచ్చెన్నాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు.

# మౌలానా అబుల్‌కలాం ఆజాద్ అడుగుజాడల్లో నడవాలి

### ఘన నివాళులర్పించిన ఎంపి మాగుంట, కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, ముస్లీం నేతలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్య ద్వారానే కుటుంబం తద్వారా సమాజం అభివృద్ధి చెందుతుందన్న లక్ష్యంతో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యా రంగంలో అనేక సంస్కరణలు తీసుకువచ్చిన మహనీయులు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని, వారి అడుగుజాడల్లో నేటి యువత ముందుకు నడవాల్సిన అవసరం వుందని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా పేర్కొన్నారు. సోమవారం మైనారిటీల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా, మైనారిటీల సంక్షేమ, జాతీయ విద్యా దినోత్సవాన్ని పురస్కరించుకుని ఒంగోలులోని సెయింట్ థెరిస్సా హైస్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత పాల్గొని జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏ వ్యక్తి అయినా, సమాజమైన అభివృద్ధి చెందాలంటే అది విద్యతోనే సాధ్యమౌతుందని విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ విద్యా రంగంలో అనేక సంస్కరణలకు నాంది పలికిన వ్యక్తి జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అన్నారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ 11 ఏళ్లపాటు విద్యా శాఖా మంత్రిగా పనిచేసి విద్యా రంగ అభివృద్ధికి అనేక సంస్కరణలు తీసుకొచ్చిన మహనీయులు జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని తెలిపారు. ఈ సందర్భంగా ఆర్‌టిసిలో పనిచేస్తూ మైనారిటీల అభివృద్ధికి కృషి చేసిన ఎస్.కె సర్దార్‌ని, ఉర్దూ గ్రేడ్-1 పండిట్ మహబూబ్ జాన్‌లను సన్మానించారు. తొలుత జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని పాత మార్కెట్ సెంటర్, సెయింట్ థెరిస్సా చర్చి ఎదురుగా వున్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ విగ్రహానికి జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి, మేయర్ గంగాడ సుజాత, అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ శాఖ డిడి లక్ష్మా నాయక్, బిసి వెల్ఫేర్ అధికారి అంజల, జిల్లా మైనారిటీ వెల్ఫేర్ అధికారి నారాయణ, కమీషనర్ వెంకటేశ్వరరావు, మైనారిటీ నాయకులు, ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలను నియంత్రించాలి: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: జిల్లాలో బాల్య వివాహాలు నివారించి ప్రతి ఒక్కరి బాల్యం బంగారు మయం అయ్యేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా దిశానిర్దేశం చేశారు. ఇందు కోసం ముందుగా డివిజన్‌ల వారీగా యర్రగొండపాలెం, కనిగిరి, కొండపి మండలాలను ఎంపిక చేసి వాటిలోని అన్ని గ్రామాలను చైల్డ్ ఫ్రెండ్లీ విలేజెస్‌గా మార్చడంపై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఈ దిశగా తీసుకోవాల్సిన చర్యలపై సోమవారం ప్రకాశం భవనంలోని కాన్ఫరెన్స్ హాలులో ఆమె అధ్యక్షతన 'బంగారు బాల్యం జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ కమిటీ' సమావేశం జరిగింది. ఈనెల 14న బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని బాల్య వివాహాల నివారణ, బాలల హక్కులు వారి రక్షణకు ఉన్న చట్టాలు, ప్రభుత్వం కల్పిస్తున్న పథకాలు వాటిని పొందేందుకు ఉన్న అవకాశాలు తదితర అంశాలపై వారం రోజులపాటు ప్రత్యేకకార్యక్రమాలు నిర్వహించబోతున్నట్లు చెప్పారు.



## టిడిపి సీనియర్ నాయకుడు వెంకట నరసింహారెడ్డి భౌతికకాయనికి నివాళులర్పించిన సత్యా

మద్రిపూడి, మేజర్‌న్యూస్:మండలంలోని అంకేపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకుడు పాలు గుండ్ల వెంకట నరసింహారెడ్డి(75) అనారోగ్యానికి గురై ఆదివారం మృతి చెందారు, ఆయన భౌతికకాయాన్ని ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు చైర్మన్ దామచర్ల సత్య సందర్శించి నివాళులర్పించారు. నరసింహారెడ్డి పార్టీకి చేసిన సేవలు మరువ లేనివని గుర్తు చేసారు.ఆయన కుమారుడు భాస్కర్ రెడ్డిని పలకరించి మీ కుటుంబానికి నేను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. వీరివెంట రాష్ట్ర రైతు సంఘం కార్యదర్శి యర్రమోతు శ్రీనివాసులు, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి రేగుల వీరనారాయణ, మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షులు గొంటు హనుమారెడ్డి, అంకెపల్లి మాజీ సర్పంచ్ లకులు, టిడిపి నాయకులు రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 29వ డివిజన్‌లో విస్తృతంగా టిడిపి సభ్యత్వ నమోదు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదేశాలతో నగరంలోని 29వ డివిజన్‌లో సభ్యత్వ నమోదు విస్తృతంగా కొనసాగింది. డివిజన్ అధ్యక్షులు పెద్దిశెట్టి చంద్ర, వరలక్ష్మి ఆధ్వర్యంలో క్యాంపులు ఏర్పాటు చేసి డివిజన్‌లో ప్రతీ ఒక్కరికి సభ్యత్వం నమోదు చేశారు. ఈ రెండు రోజుల క్యాంపులో సుమారు 800 మందికిపైగా సభ్యత్వాలు చేసినట్లు చంద్ర తెలియేశారు. సభ్యత్వం తీసుకోవడం వలన ఉపయోగాలను తెలియజేశారు. కార్యకర్తల సంక్షేమానికి టిడిపి పెద్ద పీట వేస్తుందని వివరించారు.

## శరణు ఘోషతో మారు మోగిన శంకరాపురం



ముండ్లమూరు మేజర్‌న్యూస్: మండలంలోని శంకరాపురం శరణ ఘోష తో మారు మోగింది. ఆ గ్రామంలో సోమవారం అయ్యప్ప స్వామి భజన నిర్వహించారు. మేడికొండ శంకర రావు, మేడికొండ చిన్న గురు స్వాములు ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి పడి భజన నిర్వహించారు.గ్రామంలో భక్తులు మణికంఠనుని దర్శించుకొని పూజలు నిర్వహించారు. జాష్టి వెంకటేశ్వర్లు బృందం పాడిన స్వామి వారి పాటలు అలరించాయి.

## రాష్ట్ర బడ్జెట్‌పై స్పందనలు

### ప్రజలపై భారాలు మోపే బడ్జెట్
### - సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజలపై భారాలు మోపే బడ్జెట్‌గా ఉందని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ అన్నారు. 2.94,427.25కోట్లు ఇందులో రెవెన్యూ లోటు, ద్రవ్య లోటు, 1,02,48000 ఎలా పూడ్చుకుం టారో చూపలేదు. అంతిమంగా ప్రజలపై భారాలు వేసి వసూలు చేయడమే తప్ప ఇంకొక మార్గం లేదు. కాబట్టి ఈ బడ్జెట్ ప్రజలపై భారాలు మోపబోతున్నది. వెలుగొండ ప్రాజెక్టుకు నాలుగువేల కోట్లు కావాలి. ఈ సంవత్సరం కనీసం 2000 కోట్లు కేటాయించాలి. మన ప్రకాశం జిల్లాలో పెండింగులో ఉన్న గుండ్లకమ్మ, రామతీర్థం, సంగమేశ్వర ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి. ముఖ్యంగా వెలుగొండ ప్రాజెక్టు అటక ఎక్కించే విధంగా ఈబడ్జెట్ ఉన్నది ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల సంక్షేమానికి కేటాయింపులు అరకొరగా ఉన్నవి. సూపర్ సిక్స్‌కు నిధులు కేటాయింపులు విషయంలో ప్రభుత్వం మాయ చేస్తుంది కాబట్టి ఈ బడ్జెట్ ప్రజలపై వారాలు మోపే బడ్జెట్‌గా సిపిఎం భావిస్తుంది.వెలుగొండకు నిధులు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సయ్యద్‌హనీఫ్ ఒకప్రటనలో తెలియజేశారు.

**మాటల గారడీ బడ్జెట్:**
**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ**



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మాటల గారెడీల బడ్జెట్ అని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ విమర్శించారు. ప్రకాశం జిల్లావాసుల ఆశలపై నీళ్లు చల్లిన బడ్జెట్, ఏ ఒక్క సంక్షేమ కార్యక్రమానికి విధులు కేటాయింపులు లేవు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రకటించిన ఆరు గ్యారంటీల పథకాలకు నిధులు ఎక్కడ. ఇళ్ల స్థలాలకు గ్రామాలలో మూడు సెంట్లు పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు కేటాయింపుకు బడ్జెట్లో నిధులు కేటాయించలేదు. నీటి వనరుల శాఖకు కేటాయించి నిధులు జీతాలు, బకాయిలు, నిర్వహణ ఖర్చులకే సరిపోతాయి. ప్రాజెక్టుల నిర్మాణం ఎలా చేయాలో అర్థం కాని పరిస్థితి. పశ్చిమ ప్రకాశం జిల్లా ప్రజల ఆశా కిరణం వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణం తిరిగి అటకెక్కే పరిస్థితి నెలకొంది.

**ఎన్నికల హామీలకు చోటులేని బడ్జెట్:**
**సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి**
**చిట్టిపాటి వెంకటేశ్వర్లు**



ఆంధ్రప్రదేశ్ ఆర్థిక శాఖా మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్లో ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలకు నిర్దిష్టమైన కేటాయింపులు లేవని ఎన్నికల హామీలను తుంగలో తొక్కారని సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి చిట్టిపాటి వెంకటేశ్వర్లు తీవ్రంగా విమర్శించారు. ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తామని పెద్ద ఎత్తున ప్రచారం చేశారు. ఈ బడ్జెట్లో మహిళా శక్తి పథకానికి నిర్దిష్టమైన కేటాయింపులు లేవు. 19 సంవత్సరాల నుంచి 59ఏళ్ల మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామని ఆనాడు ఎన్నికల్లో చంద్రబాబు హామీ ఇచ్చారు. సూపర్ సిక్స్ హామీలు, వీటన్నిటిని అమలు చేయాలని దాని కోసం నిధులు బడ్జెట్‌లో కేటాయించి అమలు చేయాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్రకార్యదర్శి డిమాండ్ చేశారు.

**ఎస్సీ సంక్షేమానికి నిధులు కేటాయింపుపై హర్షం:**
**కొమ్ము సుజన్ మాదిగ**



రాష్ట్ర శాసనసభ సమావేశాల్లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన బడ్జెట్ సమావేశంలో ఎస్సీల సంక్షేమానికి 18,497కోట్ల నిధులు కేటాయిం చడం సంతోషకరమని మాదిగ సంక్షేమ పోరాటసమితి రాష్ట్ర అధ్యక్షులు కొమ్ము సుజన్ మాదిగ తెలియజేశారు. సోమవారం ఒంగోలు లోని అంబేద్కర్ భవన్లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మునుపెన్నడూ లేనివిధంగా ఎస్సీ సంక్షేమానికి పెద్దపీట వేయటం అభినందనీయమ న్నారు. ఈ కార్యక్రమంలో సంక్షేమ సంఘం నాయకులు మందా సుధాకర్, తేళ్ల జయరాజ్, రావినూతల జయకుమార్, త్యాగరాజు, సురేష్, శ్యామ్, తదితరులు పాల్గొన్నారు.

## పూడ్చి వేసిన సైడ్ కాలవలను పునర్ధరించాలి

సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన సంతనూతలపాడులో కమ్మ బజార్, సాయిబాబా సత్సంగం కేంద్రం సమీపంలో గల స్థలములో పూడ్చివేసిన సైడ్ కాలవలకు సర్వే చేసి మరల పునరుద్ధరించాలని సంత నూతలపాడు కమ్మ బజార్ వాస్తవ్యులు పొన్నం. ఇంద్ర బాబు, భాస్కరరావు, ఝాన్సీ, రమాదేవి, చెరుకూరి బాబురావు, శ్రీనివాసరావు, పద్మ, కామినేని సౌజన్య, అనూష తదితరులు సోమవారం సంతనూతల పాడు పంచాయతీ కార్యదర్శి ఎన్.ప్రతాప్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు.

## ప్రతిరోజు స్వామి వారికి అభిషేకాలు



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తిలోని కుంట ఆంజనేయ స్వామి వారి దేవస్థానం నందు కార్తీక మాసం సందర్భంగా ప్రతిరోజు ఉదయం స్వామివారికి క్షీరాభిషేకం, షోడశోపచార పూజలు, ప్రతి మంగళ వారం రోజు ఆకు పూజలు, జరుగుతాయని దేవస్థానం అర్చకులు అల్లూరి మనోజ్ కుమార్ తెలిపారు. ఈ అవకాశాన్ని భక్తులు సద్విని చేసుకోవాలని పేర్కొన్నారు.

## డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మపై కేసు నమోదు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: ప్రముఖ సినీ డైరెక్టర్ రామ్ గోపాల్ వర్మపై మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. గతంలో 'వ్యూహం' సినిమా సమయంలో ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఐటి మంత్రి నారా లోకేష్, వారి భార్య బ్రాహ్మణి, కుటుంబ సభ్యులను 'భావ స్వేచ్ఛ ప్రకటన హక్కు'ను చూపిస్తూ సమాజంలో ఎవ్వరు తలెత్తుకో లేనటువంటి విధంగా మహిళలు అనే గౌరవం లేకుండా కించపరిచేలా పోస్టు పెట్టారని మద్దిపాడు మండలలోని గార్లపాడు గ్రామానికి చెందిన మండల టిడిపి పార్టీ ప్రధాన కార్యదర్శి ముత్తనపల్లి రామలింగం స్థానిక పోలీస్ స్టేషన్లో సోమవారం ఫిర్యా దు చేయడం జరిగింది. దీనిపై మద్దిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన కార్యక్రమం



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు ఇంటర్మీడియట్ విద్యార్థుల కు మధ్యాహ్న భోజన కార్యక్రమం శిద్దా వెంకట సుబ్బమ్మ అండ్ వెంకటేశ్వర్లు ప్రస్తుత ద్వారా ఈరోజు మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని శిద్దా జయలక్ష్మి భారతి, సుధాకర్ చేతుల మీదగా మీదుగా సోమ వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఇన్చార్జి ప్రిన్సిపల్ మరియు లెక్చరర్స్, ప్రముఖులు శ్రీనివాస్ మూర్తి, ఆలపాటి శ్రీనివాసరావు, చలవాది వెంకట ప్రసాద్, నూకల సుబ్రమణ్యం, మద్ది వెంకటరావు మరియు కాలేజీ సిబ్బంది పాల్గొన్నారు.

## తహసీల్దార్‌గా సంజీవరావు



తాళ్ళు రు, మేజర్‌న్యూస్:తహసీల్దార్ గా కె. సంజీవ రావు సోమ వారం బాధ్యతలు స్వీకరించారు. కలెక్టరేట్ లో అడ్మినిస్ట్రేషన్ అధికారిగా పనిచేస్తున్న ఆయన డిప్యూటేషన్ పై వచ్చారు. ఇక్కడ పనిచేస్తున్న కె.నాగలక్ష్మి డిప్యూటేషన్ పై కలెక్టర్ కార్యాలయానికి బదిలీ అయ్యారు. ఇన్ ఛార్జ్ తహసీల్దార్ గా ఉన్న డిప్యూటీ తహసీల్దార్ జె. ఇమ్మానియేల్ రాజు నుంచి బాధ్యతలు స్వీకరించారు. సంజీవ రావు మాట్లాడుతు రెవిన్యూ సంబంధ సమస్యలు ఉంటే కార్యాలయానికి వచ్చి పనులు చేయించుకోవాలన్నారు. కార్యాలయ సిబ్బంది తహసీల్దార్ కు బొకే అందజేసి అభినందనలు తెలిపారు. డిప్యూటీ తహసీల్దార్ జె. ఇమ్మానియేల్ రాజు, వీఆర్వో లు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పిజిఆర్‌ఎస్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించండి: కలెక్టర్



బాపట్ల, మేజర్‌న్యూస్: పిజిఆర్‌ఎస్ అర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన బాధితులు మా సమస్యలు పరిష్కరించండి అంటూ అర్జీల ద్వారా జిల్లా కలెక్టర్ ను వేడుకున్నారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు 150 ఆర్జీల ద్వారా తమ సమస్యలను విజ్ఞప్తి చేశారు. గడువు తీరిన అర్జీలు పెండింగ్ లో ఉండరాదని తహసిల్దార్లను జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ ఆదేశించారు. అర్జీలు పునరావృతం గాకుండా అధికారులు నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జీల పరిష్కారంలో అధికారుల నిర్లిప్తత ఉండరాదన్నారు. గడువు తీరినప్పటికి అర్జీలు పెండింగ్లో ఉంటే క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు. నీటి తీరువా పన్నులు వసూలు చేసే బాధ్యత తహసిల్దార్లపై ఉందని చెప్పారు. కొన్ని ప్రాంతాలలో పన్నుల వసూలు చేయకపోవడంపై ఆరా తీశారు. నిబద్ధతతో పనిచేయాలని సూచించారు. జిల్లా రెవెన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, బాపట్ల ఆర్డిఓ పి గ్లోరియా, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించండి



బాపట్ల మేజర్ న్యూస్: భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు చట్టం అమల కొరకు ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంస్థ బాపట్ల జిల్లా సమితి నాయకులు పి జి ఆర్ ఎస్ నందు కలెక్టర్ కు అర్జీ ఇచ్చి అనంతరం బాపట్ల పట్టణ చీలు రోడ్డు నందు ధర్నా నిర్వహించి నిరసన తెలియజేసి పలు డిమాండ్లు తెలిపారు. వారు తెలిపిన డిమాండ్లు ఈ విధముగా ఉన్నాయి: ఇసుక త్రవ్వకం ప్రైవేటు ఏజెన్సీలకు ఇవ్వడం నిలుపువేయాలి. ప్రభుత్వమే ఇసుక ర్యాంపులు నిర్వహించాలి. ఇసుకపై అన్ని రకాల పన్నులు రుసుము ఎత్తివేయాలి. భవన నిర్మాణ సంక్షేమ బోర్డును వెంటనే పునః ప్రారంభించాలి. పెండింగ్ లో ఉన్న సుమారు 42,000 క్లైములను పరిష్కరించాలి. కార్మిక సంక్షేమ బోర్డు నుండి గతంలో దారి మళ్ళిన నిధులను తిరిగి సంక్షేమ బోర్డుకు జమ చెయ్యాలి. గృహోపకరణాల వస్తువుల ధరలను నియంత్రించాలి. సంక్షేమ బోర్డు చట్టం 1996 ను పటిష్టంగా అమలు చేయాలి. భవన నిర్మాణ కార్మికులకు 60 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరికి పెన్షన్ ఇవ్వాలని కోరారు. బత్తుల శామ్యూల్, షేక్ కరిముల్లా, దుర్గాప్రసాద్, కే శ్రీనివాసరావు, జేబీ శ్రీధర్, తన్నీరు సింగరకొండ, మామిడి బత్తుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్తీకమాసంలో ప్రత్యేక పూజలు చేసిన భక్తులు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: త్రిపురాంతంలో స్వయంభూగా వెలసిన సుప్రసిద్ధమైన శైవ క్షేత్రం శ్రీ పార్వతీ సమేత స్వామి వారి కి కార్తీక మాసం సోమవారం శివుడికి ఇష్టమైన రోజున భక్తులు ప్రత్యేక పూజలు ఘనంగా చేశారు ఈ సందర్భంగా స్వామివారికి ఉపవాసాలతోభక్తి ప్రభృతులతో శివాలయంలో అపరాధేశ్వర స్వామికి కాలభైరవునికి బ్రహ్మ సూత్రాలు కలిగిన పంచలింగాలకు భక్తులు విశేష పూజలు నిర్వహించారు స్వామివారికి ఆవునెయ్యి తో దీపాలు దీపాలు వెలిగించి ఇష్టమైన ధూప దీప నైవేద్యాలు చెల్లించి ప్రదక్షిణ నిర్వహించి వారిని కోరికలు నెరవేరాలని భక్తులు అధిక సంఖ్యలో వచ్చి శివయ్యను హరహర శివ శివ అంటూ హరినామస్మరణతో సోమవారం సుదూరప్రాంతాల నుంచి వచ్చి పూజలు నిర్వహించడం ప్రత్యేక విశేషం శ్రీశైలం వెళ్లే వాళ్ళు కూడా త్రిపురాంతకం క్షేత్రాన్ని దర్శించుకుని స్వామి అమ్మవార్లకు దీపం వెలిగించి దూపదీప నైవేద్యం చెల్లించి భక్తి శ్రద్ధలతో సోమవారం పూజలు నిర్వహించారు వచ్చిన భక్తులకు ఆలయ ప్రధాన అర్చకులు అభిషేకములు పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందించి ఆశీర్వదించారు వచ్చిన భక్తులకు దేవస్థానం సిబ్బంది కూడా సహకరించారు.

## మద్యం దుకాణాలలో ఎమ్మార్పీ రేట్లకే అమ్మకాలు కొనసాగించాలి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: మద్యం దుకాణాలు సమయపాలన పాటించి ఎమ్మార్పీ ధరలకే మద్యం విక్రయాలు కొనసాగించాలని నగరం ఎక్సైజ్ సీఐ మార్టూరి శ్రీరామ్ ప్రసాద్ మద్యం దుకాణా లీజుదారులకు సూచించారు. సోమవారం నగరం ప్రొబిషన్ మరియు ఎక్సైంజ్ స్టేషన్ కార్యాలయంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మద్యం దుకాణాల లైసెన్స్ దారులతో సిఐ మాట్లాడుతూ ఎక్సైంజ్ నిబంధనలు తప్పక పాటించాలన్నారు. ఏ వ్యక్తికైనా పరిమాణం తో సంబంధం లేకుండా మూడు బాటిల్స్ లోపు మాత్రమే అమ్మ వలెనని అన్నారు. బెల్ట్ షాపులు ప్రోత్సహించడం గాని మద్యం సప్లై చేయటం గాని చేయకూడదని ప్రతి షాపులోనూ ఎమ్మార్పీ రేట్లకే అమ్మకాలు కొనసాగించాలని షాపుల ముందు మద్యం రేట్లు బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. అంతేకాక 21 సంవత్సరాలు దాటిన వారికే మద్యం అమ్మబడును అని బోర్డు పెట్టాలన్నారు. మరియు షాపులలో బ్రాండ్ ఎంఆర్పి రేట్లు పట్టిక షాపు ముందు విధిగా ప్రదర్శించాలని ఆదేశించారు. అదేవిధంగా నాటు సారా తయారీదారులకు నల్ల బెల్లం అమ్మే వారి పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. కలు దుకాణాలన్నిటిని పరిశీలించి ఎటువంటి నిబంధనలు ఉల్లంఘించకుండా చూస్తామని తెలిపారు. ఈ సమావేశంలో స్టేషన్ పరిధిలోని ఉన్న లైసెన్స్ దారులు మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## సీపీఎం కార్యదర్శిగా పెద్దబ్బాయి



సంతనూతలపాడుమేజర్‌న్యూస్: సీపీఎం సంతనూతలపాడు మండల నూతన కార్యదర్శిగా కిలా రి. పెద్దబ్బాయి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండ లంలోని మంగమూరులోని కామ్రేడ్ సీతారామ్ ఏచూరి ప్రాంగణంలో జరిగిన సీపీఎం 7 వ మండల మహాసభలో ఆయనను ఎన్నుకున్నారు.ఆయనతో పాటు మండల కార్యదర్శివర్గ సభ్యులుగా బంకా. సుబ్బారావు నెరు సుల.వెంకటేశ్వర్లు అబ్బూరి. వెంకటేశ్వర్లు షేక్. మస్తాన్ లను మహాసభ ఎన్నుకుంది.వారితో పాటు మరో 10 మందిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు. మహాసభలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సయ్యద్ హనీఫ్ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అతి ధులుగా పాల్గొన్నారు.

## మా పొలం దున్నని ఇవ్వటం లేదు సార్ అంటూ ప్రజావాణిలో అర్జీ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నందనవన గ్రామానికి చెందిన ఇత్తడి ప్రసాద్ చెందిన సర్వేనెంబర్ 384 లో 0-59 సెంట్లు పొలం ఉన్నది తన పొలంలో దున్నుకునేందుకు వెళితే పొలం పక్కన ఉన్న రైతు నా పొలానికి దున్ననివ్వకుండా అడ్డుపడుతున్నారని నీ ఇష్టం ఉన్నవాడు చెప్పుకో అంటూ బెదిరిస్తున్నాడని రైతు ఇత్తడి ప్రసాద్ సోమవారం ప్రజావాణిలో ఎమ్మార్వో జనార్ధన్ కు అర్జీ రూపంలో మొరపెట్టుకున్నారు స్పందించిన ఎమ్మార్వో మాట్లాడుతూ మీ పొలంలో మీ సర్వే నంబర్లు మీరు తప్ప వేరే వాళ్ళు దున్ను కోవడానికి వీలులేదని మీకు ఇబ్బంది కలిగిస్తే మేము వచ్చి మీ సమస్యను పరిష్కారం చేస్తామని అర్జీదారులైన ఇత్తడి ప్రసాద్ కి భరోసా కల్పించారు.

## లాంగ్ జంప్ క్రీడాకారిణి తులసికి అభినందనలు



ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్, సామాజికవేత్త కమ్మ సేవ సంఘం జిల్లా అధ్యక్షులు మండవ మురళీకృష్ణ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా అంతర్జాతీయ క్రీడాకారిణి వాలీబాల్, మలేషియాలో లాంగ్ జంప్ అంతర్జాతీయ స్థాయిలో రజత పథకం సాధించిన రామ తులసిని ఆంధ్రప్రదేశ్ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అని మినీ రవి నాయుడు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు అందరికీ కూడా మంచి తోడ్పాటు అందిస్తామని గత ప్రభుత్వం జగన్మోహన్ రెడ్డి క్రీడాకారులని గుర్తింపు లేకుండా చేసిందని చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రతి క్రీడాకారులకు గుర్తింపుతో పాటు నజరానా ప్రకటిస్తామని ఉపాధి కల్పిస్తామని అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులని గుర్తించి ఒలంపిక్స్‌లో పాల్గొనే విధంగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ కుమార్, గణేష్, కరుణాకర్, సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మానసిక ఉల్లాసానికి క్రీడలు దోహదపడతాయి: కే రఘు



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, క్రీడలలో గెలుపు ఓటములను సహజంగా తీసుకొని క్రీడాకారులు ముందుకు సాగాలని బాపట్ల క్రికెట్ అసోసియేషన్ సభ్యులు కే రఘునాథ్ అన్నారు. దసరా లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ను బాపట్ల క్రికెట్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో బాపట్ల పబ్లిక్ స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించగా అనేక టీంలు క్రికెట్లో పాల్గొన్నాయి. ఈ క్రికెట్ టోర్నమెంట్లో మొదటి విజేతగా బాపట్ల పోలీస్ టీం నిలవగా,రెండో విజేతగా బాపట్ల స్ట్రైకర్స్ టీం బహుమతి సాధించింది. ఈ సందర్భంగా రఘునాథ్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం బాపట్ల క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నామని ఎందరో క్రీడాకారులు పాల్గొని మానసిక ఉల్లాసాన్ని పొందుతున్నారని తెలిపారు. కమిటీ సభ్యులు డి. రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

## ఆర్థిక కష్టాల్లోనూ సానుకూల నమ్మకం
# కలిగించేలా రాష్ట్ర బడ్జెట్ కూర్పు

### టిడిపి ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ



దర్శి మేజర్ న్యూస్: తొలి బడ్జెట్ ఆర్థిక కష్టాల్లోనూ రాష్ట్రం, ప్రజలకు సానుకూల నమ్మకం కలిగించేలా ఉందని దర్శి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు సంక్షోభంలో అవకాశాలు వెదకడం ముఖ్యమంత్రి చంద్రబాబుకు కొత్తేమీ కాదన్న ఆయన ప్రస్తుత బడ్జెట్ ద్వారా కూడా అదే మరోసారి చాటి చెప్పారని అన్నారు. సోమవారం కూటమి ప్రభుత్వం తీసుకుని వచ్చిన బడ్జెట్‌పై ఈ మేరకు ఒక పత్రికా ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగానే ఆమె మాట్లాడుతూ అయిదేళ్లుగా జగన్ ధ్వంసం చేసిన రాష్ట్ర పునర్నిర్మాణానికి బలమైన పునాదులు వేసేలా ఆర్థికమంత్రి పయ్యావుల కేశవ్, వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు ప్రవేశ పెట్టిన బడ్జెట్లు ఉన్నాయన్నారు. సీఎం చంద్రబాబు తలపెట్టిన స్వర్ణాంధ్రప్రదేశ్ సంకల్పానికి కూడా ఈ బడ్జెట్ నాందిగా చరిత్రలో నిలిచిపోతుందని విశ్వాసం వ్యక్తం చేశారు లక్ష్మీ. అన్ని రంగాలకు ప్రాధాన్యతా క్రమంలో భారీగా నిధులు ఇచ్చారని, మరీ ముఖ్యంగా సాగు నీరు, వ్యవసాయంపై ప్రత్యేక శ్రద్ధ చూపినందుకు, నిధులు ఇచ్చినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నా అన్నారు. చంద్రబాబు తలపెట్టిన నదుల అనుసంధానం పూర్తయితే కరవు విముక్త ఆంధ్రప్రదేశ్ సాకారం అవుతుందన్నారు. మొత్తంగా చూస్తే మాత్రం కూటమి ప్రభుత్వంపై ప్రజలు పెట్టుకున్న నమ్మకానికి ప్రతిరూపంగా రాష్ట్ర బడ్జెట్‌ను తీర్చిదిద్దిన ట్లు కనిపించిందన్నారు. 1995 సీఎంను చూస్తారన్న చంద్రబాబు మాటలు బడ్జెట్ రూపంలో స్పష్టంగా అర్థం అవుతోందని, రానున్న రోజులంతా రాష్ట్రానికి ఉజ్వల భవిష్యత్ ఉండనుందని నమ్మకం కలిగించే ప్రయత్నం చేశారన్నారు. ఇదే సమయంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి చేసిన ఆర్థికవిధ్వంసం పై 7 శ్వేతపత్రాల్లో సవివరంగా చెప్పామన్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ. చేసిన ఆ పాపాలపై సమాధానం చెప్పాల్సి వస్తుందనే జగన్ అసెంబ్లీకి ఎగ్గొట్టి దాక్కున్నారని ఎద్దేవా చేశారు. గడిచిన అయిదేళ్లు లెక్కపత్రం లేకుండా ఖర్చులు, నిధులు మళ్లింపులు చేశారని ఎప్పటికైనా జగన్ వాటికి సమాధానాలు చెప్పి తీరాల్సి ఉంటుందన్నారు.

## భైరవకోనలో భక్తుల కోలాహలం



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: ప్రముఖ పర్యాటక శైవక్షేత్రమైన భైరవకోనలో కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈసందర్భంగా సోమవారం ఉదయం అర్చకులు శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలభైర వేశ్వరస్వామి, నగరేశ్వర స్వామి ఇతర శివలింగాలకు అభిషేకం కుంకుమార్చన పూజలు నిర్వహించారు. ఈపూజాకార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి డి.వంశీకృష్ణారెడ్డి, ట్రస్టుబోర్డు మాజీచైర్మన్, మండల టీడీపీ నాయకులు గుంటిమడుగు వెంకటరామరాజు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా దేవస్థానం ఆవరణను పులమాలలతో అలంకరణ చేశారు. అదేవిధంగా భక్తులకు ఇబ్బందులు లేకుండా ఇఓ వంశీకృష్ణారెడ్డి,సిబ్బంది పర్యవేక్షించారు. ఈకార్యక్రమంలో పలువురు భక్తులు, పర్యాటకులు పాల్గొన్నారు.





## మాగుంట, కలెక్టర్‌ను కలసిన జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ జమున

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులరెడ్డిని, జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాను జీజీహెచ్ సూపరిండెంట్ డా. జమున మర్యాదపూర్వంగా కలిశారు. ముందుగా ఎంపి మాగుంటను ఆయన కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా పలు అంశాలను మాగుంటతో మాట్లాడారు. జిజిహెచ్ ఎంపి లాడ్స్ నిధులతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు, అంబులెన్స్, బస్సు, బ్లడ్ బ్యాంక్‌కి రిఫ్రిజిరేటర్ ఇచ్చామని మాగుంట గుర్తు చేశారు. ఈ సందర్భగా బ్యాటరీ వెహికల్స్ పని చెయ్యడం లేదన్న విషయాన్ని దృష్టికి తీసుకు వచ్చారు. వాటి రేపర్ చెయ్యాలని, లేని పక్షంలో కొత్త వెహికల్స్ ఇస్తామని ఆయన అన్నారు. ఈ మేరకు కార్యాలయ సిబ్బంది ఆదేశించారు. జిజిహెచ్‌లో పేదలకు మంచి వైద్యం అందించాలని ఎంపి కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియాను మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందజేశారు. పలు విషయాలు మాట్లాడారు.

## సత్వరమే ప్రజా సమస్యలను పరిష్కరించాలి: ఎస్పీ

### పోలీసు 'స్పందన'కు 90 ఫిర్యాదులు



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రజా ఫిర్యాదులపై జాప్యం జగరకుండా త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన మీకోసంకు 90 ఫిర్యాదులు వచ్చాయి. ప్రజల నుండి వచ్చే వివిధ రకాల ఫిర్యాదులను పరిష్కరించటానికి కొరకు సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంను జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా జిల్లా నలుమూలల నుండి విచ్చేసిన ఫిర్యాది దారుల వ్రాతపూర్వక విన్నపాలను ఎస్పీ స్వీకరించి వారితో ముఖాముఖిగా మాట్లాడి ఆ ఫిర్యాదుల పూర్వాపరాలు అడిగి తెలుసుకుని వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎక్కువగా సివిల్, భూ,ఆర్థిక, కుటుంబ తగాదాలు, అత్తరింటి వేధింపులు మొదలగు ఫిర్యాదులు ఉన్నాయి. ఎస్‌బి డిఎస్పీ సురేష్ బాబు, చీమకుర్తి సీఐ సుబ్బారావు, డిసిఆర్బీ ఇన్స్పెక్టర్ దేవప్రభాకర్, ఒంగోలు తాలూకా సీఐ అజయ్‌కుమార్, ప్యానెల్ అడ్వొకేట్ బి.వి. శివరామకృష్ణ, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సైలు రజియా సుల్తాన్, ప్రభాకర్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

## అభివృద్ధి, సంక్షేమానికి అనుకూలంగా బడ్జెట్ : ఎమ్మెల్యే ఇంటూరి

### రాష్ట్ర ప్రజల పూర్తి ఆమోదయోగ్యంగా బడ్జెట్
### మౌలిక వసతులకు పెద్దపీట



కందుకూరు, మేజర్‌న్యూస్: అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమములకు వారధిగా శాసనసభలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ ఉందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం, జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మొదటి సారిగా శాసనసభలో బడ్జెట్ ను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు,అలాగే అభివృద్ధితో పాటు సంక్షేమాన్ని ప్రజలకు అందించేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు.ఈ మేరకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ప్రవేశ పెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజల ఆమోదయోగ్యంగా ఉందని చెప్పారు. గత జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని, వైసీపీ ప్రభుత్వ చేతగాని పాలనతో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. గత ప్రభుత్వ వైఫల్యాలతో అస్తవ్యస్తమైన వ్యవస్థలను గాడిలో పెడుతూ ప్రజా సమస్యలను పరిష్కరించే బాధ్యత యుతంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ఆయన పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం పేదల కోసం బడ్జెట్‌లో విద్యా, వైద్యానికి పెద్దపీట వేశామని తెలిపారు. 2.94లక్షల కోట్ రూపాయల బడ్జెట్‌లో వెనుకబడినవర్గాలకు, ప్రజాసంక్షేమానికి పెద్దపీట వేశారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల మీద దృష్టి సారించిన ప్రభుత్వం పంచాయితీ రాజ్ శాఖకు 16వేల739 కోట్ల రూపాయలు కేటాయించిందని అలాగే రోడ్ల అభివృద్ధికి 9554 కోట్ల రూపాయలు కేటాయించారని చెప్పారు. విద్యా వ్యవస్థలో నూతన మార్పులు తీసుకొచ్చే విధంగా విద్యార్థుల భవిష్యత్తు కోసం కృషి చేసిన కూటమి ప్రభుత్వం 30వేల కోట్ల రూపాయలు బడ్జెట్లో కేటాయి ంచిందని తెలిపారు. మహిళా శిశు సంక్షేమం కోసం 4280కోట్ల, ఎస్సీల సంక్షేమం కోసం 18497 కోట్ల రూపాయలు, ఎస్టీల అభివృద్ధి కోసం 7557 కోట్ల రూపాయలు బడ్జెట్‌లో కేటాయించి నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## ఆవుల వల్ల ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు: అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో ఆవుల ద్వారా ట్రాఫిక్ సమస్య లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకోనున్నట్లు కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్‌గఫార్ తెలిపారు. సోమవారం స్థానిక మున్సిపాలిటీ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఛాంబర్‌లో మున్సిపల్ కమిషనర్ మరియు సచివాలయం ఉద్యోగులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్, కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలోని ఆవుల యజమానులు ఆవులను తమ స్వాధీనంలో ఉంచుకోకుండా రోడ్ల మీదకు వదిలేస్తున్నారని తద్వారా ట్రాఫిక్ సమస్య అధికమవుతున్న కారణంగా రెండు రోజుల లోపల పట్టణంలోని ఆవులను అన్నింటిని గోశాలకు దూర ప్రాంతాలకు తరలించి పట్టణంలో ఆవులతో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. గతంలో ఆవుల యజమానులను పిలిపించి చెప్పిన కూడా ఎలాంటి మార్పు లేదని కావున ప్రజల సౌకర్యార్థం ఈ చర్యలు తీసుకోవడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ నాయబ్ రసూల్ శానిటరీ సెక్రటరీ లు పాల్గొన్నారు.

## కార్తీక శోభతో కలకలలాడిన దేవాలయాలు

సంతమాగులూరు, మేజర్‌న్యూస్: కార్తీకమాసం రెండవ సోమవారం కావడంతో మండలంలోని దేవాలయాలు భక్తులతో కిక్కిరిశాయి తెల్లవారుజాము నుండే భక్తులు దేవాలయాలకు విచ్చేసి దీపారాధన చేసి పరవశించారు మండలంలోని సంతమాగులూరు కొప్పరం ఏల్చూరు కొమ్మలపాడు వెల్లల చెరువు కుందుర్తి గ్రామాలలో భక్తులు పెద్ద ఎత్తున దేవాలయాలలో పూజా కార్యక్రమాలలో పాల్గొన్నారు.

**కనిగిరిలో...**



పట్టణంలోని సాయి బాబా దేవస్థానంలో కొలువై ఉన్న శ్రీ భవానీ శంకర స్వామికి కార్తీక సోమవారం సంధర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి మహాన్యాస పూర్వక ఏకాదశి రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు చేశారు .మహిళలు వేకువ జాము నుండే ఆలయంలో కార్తీక దీపాలు వెలిగించి స్వామి వారిని దర్శించుకొని పూజలు చేసి మొక్కులు తీర్చుకున్నారు. ఇసుకతో సైకత లింగం ఏర్పటుచేసి ప్రత్యేక అలంకరణ చేసారు. ఆలయ అర్చకులు మణికంఠ స్వామి ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## హెడ్ కానిస్టేబుల్ కోమిటినేని విజయ్ మృతి బాధాకరం: దామచర్ల

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలులో పనిచేస్తున్న హెడ్ కానిస్టేబుల్ కోమటినేని విజయ్ కృష్ణ మృతి చెండటం చాలా బాధాకరమని శాసన సభ్యులు జనార్ధన్ ఒక్క ప్రకటనలోవిచారం వ్యక్తం చేశారు. వైసీపీ అధికారంలో వున్నపుడు వారి అరాచకాలను నీలదీచినందుకు వారిని అనేక విధాలుగా వేదించడం గుర్తు చేసుకోడం జరిగిందన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాడ సానుభూతిని తెలియజేశారు.

## ఎంపీ కార్యాలయంలో అబుల్ కలాం ఆజాద్ జయంతి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: భారత జాతీయ విద్య దినోత్సవం సందర్భంగా బాపట్ల పార్లమెంట్ సభ్యులు, లోక్ సభ ప్యానెల్ స్పీకర్ తెన్నేటి కృష్ణప్రసాద్ ఆదేశానుసారం వారి కార్యాలయంలో భారత దేశ తొలి విద్య శాఖ మంత్రి మౌలానా ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన కూటమి పార్టీల నాయకులు. ఈ సందర్భంగా పఠాన్ రాజేష్ మాట్లాడుతూ భారత దేశంలో విద్యా వ్యాప్తికి నిర్బంధ ప్రాథమిక విద్య నీ ప్రవేశపెట్టి ఈనాటి ఐఐటి లకి ఆనాడే అంకురార్పణ చేశారని, ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్, ఇండస్ట్రియల్ టెక్నాలజీ, లేదర్ టెక్నాలజీ, ఇన్స్టిట్యూట్ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్, వంటి ఎన్నో విప్లవతమైన విద్యా సంస్కరణలు చెప్పటిన అక్షర శిల్పి మౌలానా ఆజాద్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో భీమా లీలా కృష్ణ, శీలం శ్రీను, తోట నాగేశ్వరరావు, జి దుర్గ ప్రసాద్, బోగిరి రామారావు, చింత కిషోర్, జనసేన నాయకులు కృష్ణ, కారుమురి అంజినేష్, సాయి , ఇతర టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్తీకమాస పూజలు



అద్దంకి, మేజర్‌న్యూస్: కార్తీక సోమవారంను పురస్కరించుకొని అద్దంకి మండలం మణికేశ్వరం గ్రామంలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి ఆలయానికి భక్తుల తాకిడి పెరిగింది. కార్తీక సోమవారం కావడంతో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువజాము నుండి మహిళలు స్వామి వారికి కుటుంబ సమేతంగా దర్శించుకుని దీపారాధనలు చేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు మోదేపల్లి గ్రామానికి చెందిన శ్రీనివాసరావు (బుజ్జి) పులిహోర (50కేజీలు) ప్రసాదంగా అందజేసారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసారు. దేవస్థాన ఈవో వాసు, తెదేపా నాయకులు షేక్ కరిముల్లా, అంజయ్య, ఏర్పాట్లను పర్యవేక్షించారు.

## పశువుల షెడ్లను పరిశీలించిన ఎంపీడీవో



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండలంలో వివిధ పంచాయతీల్లో పశువుల షెడ్లు 21 మంజూరు కాగా వాటిలో భాగంగా కొన్ని నిర్మాణ దశలో ఉండగా సోమవారం నాడు ఎంపీడీవో ఓ అన్నమ్మ ఏపిఓ శ్రీనివాస్ నాయక్ పరిశీలించారు గండ్లపల్లి గన్నవరం పంచాయతీల్లో నిర్మాణ దశలో ఉన్న పశువుల షెడ్లను పరిశీలించి నిర్మాణాల వేగవంతంగా చేస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించాలని ఎంపీడీవో తెలిపారు మండలంలోని అన్ని పంచాయతీల్లో మంజూరైన పశువుల షెడ్లను త్వరగా పూర్తిచేయాలని అన్నారు.

## 'మీకోసం'కి 6అర్జీలు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: స్థానిక తహసిల్దార్ కార్యాలయంలోనే సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమానికి 6 అర్జీలు వచ్చినట్టు తహసిల్దార్ సృజన్ కుమార్ తెలియజేశారు. మీ కోసంలో వచ్చినటువంటి 6 అర్జీలలో 2 అర్జీలు వ్యవసాయ భూమిని కొలతలు వేసి హద్దులు ఏర్పాటు చేయాలని, 3 అర్జీలు పట్టాదారు పాసుబుక్ కొరకు, మరొక అర్జీ మల్లవరం శ్రీ వెంకటేశ్వర స్వామివారి దేవస్థాన ఆవరణంలో అన్నదాన సత్రాల మధ్య కొండ పోరంబోకు భూమి ఆక్రమణ సమస్య పరిష్కారం కొరకు అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ సృజన్ కుమార్ తెలిపారు.

# అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలి: ఎస్పీ



బాపట్ల, మేజర్‌న్యూస్: అర్జీలు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులను ఆదేశించారు. నవంబర్ 11న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ నిర్వహించారు. తమ సమస్యలను వెల్లబుచ్చుకోవడానికి జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చిన అర్జీదారుల సమస్యలను ఎస్పీ స్వయంగా విని, వారు ఇచ్చిన అర్జీలను పరిశీలించారు. సంబంధిత పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి అర్జీదారుల సమస్యలను చట్ట పరిధిలో విచారించి నిర్ణిత గడువులోగా పరిష్కారం చూపాలన్నారు. వివిధ సమస్యలతో పోలీస్ కార్యాలయాలకు వచ్చే బాధితులకు భరోసాగా పోలీస్ శాఖ ఉండాలన్నారు. వారి సమస్యలను చట్ట పరిధిలో విచారించి పరిష్కారం చూపాలన్నారు. అర్జీలు మరల మరల పునరావృతం కాకుండా పూర్తి స్థాయిలో విచారించి శాశ్వతంగా పరిష్కారం చూపాలని ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో కుటుంబ కలహాలు, అత్తారింటి వేధింపులు, ఆస్తి తగాదాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీ మోసాలు, ఇతర పలు సమస్యలతో మొత్తం 37 మంది అర్జీలు నమోదు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి.విఠలేశ్వర్, పి.జి.ఆర్.ఎస్ ఇంచార్జ్ సిఐ శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కిట్స్ కళాశాలలో నేషనల్ ఎడ్యుకేషన్ డే వేడుక



మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల లో సోమవారం రోజున కిట్స్ ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో నేషనల్ ఎడ్యుకేషన్ డే వేడుకలను నిర్వహించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ అన్న కృష్ణ చైతన్య గారు ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పివి అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ జాతీయ విద్యా దినోత్సవం భారతదేశంలోని విద్యాసంస్థలను బలోపేతం చేయడం మరియు విద్య నాణ్యతను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది అని ఈ రోజున, విద్యలో నిమగ్నమైన వారందరూ కలిసి విజ్ఞాన ఆధారిత సమాజంగా భారతదేశం యొక్క ఖ్యాతిని పెంపొందించే మార్గాలను చర్చించడానికి మరియు దేశానికి ఎలా విద్యను అందించాలనే దానిపై దృష్టి పెడతారు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వి కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.రంగనాయకులు, కళాశాల ఏవో బి ప్రభాకర్, వివిధ విభాగపు అధిపతులు పి రామ్మోహన్, డాక్టర్ జెవి అనిల్ కుమార్,కే రాముడు, కే కిషోర్ బాబు, ప్రసన్న మురళి , జే రమణారెడ్డి,ఏ. అమృతవల్లి , పి మనోహర్, ఫిజికల్ డైరెక్టర్స్ ఎన్ రంగస్వామి, ఎన్ వి ఎస్ ఎన్ అంజని కుమార్, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# మ్యాచ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో విజేతగా బాపట్ల జిల్లా పోలీస్ జట్టు



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల క్రికెట్ అసోసియేషన్ నిర్వహించిన మ్యాచ్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌లో జిల్లా పోలీస్ జట్టు టోర్నమెంట్ విజేతగా నిలిచింది. నవంబర్ 11న సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుషార్ డూడి జట్టు సభ్యులను ప్రత్యేకంగా అభినందించి, గెలుపొందిన కప్పును, నగదు బహుమతిని వారికి అందించారు.టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ఆదివారం బాపట్ల ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మైదానంలో జరిగింది. ఉత్కంఠ భరితంగా జరిగిన ఫైనల్ మ్యాచ్ లో బాపట్ల స్ట్రైకర్స్ జట్టు పై బాపట్ల పోలీస్ జట్టు విజయం సాధించింది. టోర్నమెంట్ విజేతగా నిలిచిన పోలీస్ జట్టుకు కప్పుతో పాటు ఇరవైవేల నగదు బహుమతిని, క్రీడాకారులకు మెడల్స్ ను నిర్వాహకులు అందించారు. అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, ఐటీ కోర్ ఎస్.ఐ నాయబ్ రసూల్, సీసీ హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకుకు ప్రత్యామ్నాయగా సాగు చేసుకోవాలి



అద్దంకి, మేజర్‌న్యూస్: పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలుగా అపరాలు సాగు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ సూచించారు. మండలంలోని నాగులపాడు మరియు వెంకటాపురం గ్రామాలలో రైతులకు శిక్షణ కార్యక్రమాలు సోమవారం నిర్వహించారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి మాట్లాడుతూ పొగాకు ఉత్పత్తుల వలన ఆరోగ్యం దెబ్బతింటుందని, ధరలు ఉన్నాయని అందరూ పొగాకు సాగు పై దృష్టి పెడుతున్నారని, దీని వలన ధరలు పతనమై నష్టాలు చవిచూడాల్సి వస్తుందని అన్నారు. రాయితీ పై శనగలు అందిస్తున్నామని పొగాకుకు ప్రత్యామ్నాయంగా శనగ, మినుము మరియు మొక్కజొన్న, జొన్న పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. శనగలో తప్పనిసరిగా ట్రైకోడర్మా విరిడి ద్వారా కేజీ విత్తనాన్ని 5 గ్రాములు కలిపి విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. మొక్కజొన్న లో కత్తెర పురుగు, మినుములో రసం పీల్చు పురుగు మరియు పల్లాకు తెగులు నివారణ చర్యలు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి కోటేశ్వరరావు, గ్రామ వ్యవసాయ సహాయకులు అనూష, సీత తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారు తయారీ అధికారుల వైఫల్యమే



రేపల్లె, మేజర్‌న్యూస్: ఇప్పుడు కూటమి ప్రభుత్వం నాణ్యమైన మద్యం వైన్ షాపుల ద్వారా అందిస్తున్నా సరే నాటుసారా తయారీ జరుగుతుందంటే అది కేవలం ఎక్సైజ్ శాఖ వారి వైఫల్యమేనని జనసేనపార్టీ రేపల్లె పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ ఆరోపించారు. సోమవారం స్థానిక జనసేన కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ చట్టబద్ధంగా వైన్ షాపులు నిర్వహిస్తూ అనుమ తులు లేని బెల్టుషాపులకు మద్యం బాటిళ్లు సరఫరా చేస్తున్న వైన్ షాపుల మీద చర్యలు తీసుకోవాలని మహేష్ అధికా రులను కోరారు.కూటమి ప్రభుత్వానికి మచ్చ తెచ్చేలా అత్యుత్సాహం తో ఎవరైనా కూటమి నాయకుల ప్రవర్తిస్తే జనసేన ఖచ్చితంగా మాట్లాడుతుందని, ప్రశ్నిస్తుందని మహేష్ తేల్చి చెప్పారు. రాష్ట్ర మంత్రి అనగాని సత్యప్రసాద్‌కు సంపూర్ణ మద్దతుగా ఉంటూ పరిపాలన ప్రజలు హర్షించేలా ఉండటానికి జనసేనపార్టీ తరపున మా వంతు కృషి చేస్తామని తెలిపారు. కూటమి నాయకులు, కార్య కర్తలు రాజకీయాల్లో అధికారాన్ని అడ్డుపెట్టుకొని సంపాదించడమే ధ్యేయంగా ఉండకూడదని, వ్యవస్థలను సరిచేసేలా స్థానికంగా కూటమి ప్రభుత్వానికి మచ్చతెచ్చే అంశాలైన నాటుసారా, బెల్టు షాపుల వివరాలు సేకరించి అధికారుల దృష్టికి తీసుకరావలన్నారు. సమావేశంలో జనసేనపార్టీ నాయ కులు ఈపూరి సురేష్, మలిశెట్టి సాయి,పేరంశెట్టి వాసు, అల్లంశెట్టి గోవర్ధన్, పరిశా పవన్ కళ్యాణ్ భూపతి కోటి తదితరులు పాల్గొన్నారు.

## శరవేగంగా వేస్తున్న సీసీ రోడ్లు



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సూరేపల్లి గ్రామం లో 15లక్షల రూపాయలతో గ్రామంలోరాష్ట్ర ప్రభు త్వం గ్రామాలన్నీ అభివృద్ధి పథంలో నడిపించెందుకు సిమెంట్ రోడ్లను వేస్తూ న్నారాని తెలిపారు ఈ సందర్భంగా పం చాయతీ రాజ్ ఏఈ మహంకాలయ్య సిసి రోడ్లు నాణ్యతగా వేసేలా దగ్గర ఉండి పర్యవే క్షిస్తున్నారు ఈ కార్యక్రమం లో ఇంజనీ రింగ్ అసిస్టెంట్ టీ కాశిరెడ్డి, రవితేజ, కాంట్రాక్టర్ యోగయ్య పాల్గొన్నారు.

## ఈనెల 31వ తేదీలోగా అన్ని రకాల పన్నులు చెల్లించండి



రేపల్లె, మేజర్‌న్యూస్: రేపల్లె పట్టణ ప్రజలు ఇంటి పన్ను, మంచినీటి కుళాయిల పన్ను, ఖాళీ స్థలాల పన్నులు, ఇతర షాపుల అద్దెలు, చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కే సాంబశివరావు కోరారు. సోమవారం తన కార్యాలయంలో మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పట్నం లో ప్రజలు ఇంటి పన్నుల కన్న ఎక్కు వగా నీటి పన్ను అధికంగా చెల్లించవలసి ఉన్నదని సకాలంలో టాక్సీలు అన్ని చెల్లించి పట్టణ అభివృద్ధికి సహకరిం చవలసిందిగా కమిషనర్ కోరారు. మం చినీటి కుళాయి పన్నులుచెల్లించని యెడల కనక్షన్లు తొలగించడం జరుగు తుందని కమిషనర్ ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు సూచించారు.

## ఘనంగా పడి పూజ కార్యక్రమం





అద్దంకి ,మేజర్‌న్యూస్: కార్తీకమాసంను పురస్కరించుకొని. శింగరకొండలో వేంచేసి యున్న హరిహర పుత్ర అయ్యప్ప స్వామి దేవస్థానంలో పడి పూజ మరియు భజన కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. దేవస్థాన వ్యవస్థాపక అధ్యక్షులు కాకాని రాధాకృష్ణమూర్తి ముఖ్య అతిథిగా హాజరై పడి వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. నాగేంద్రస్వామి భజన బృందంచే ఆలపించబడినది ఈ కార్యక్రమంలో వాసు గురుస్వామి, తిరుపతిరెడ్డి గురుస్వామి, రామలింగేశ్వరరావు, కోశాధికారి బాపయ్య, వినయ్ గురు స్వామి, అంజయ్య, మాలాధారణ ధరించిన స్వాములు, మరియు దేవస్థాన పూజారి సూర్య స్వామి, దేవస్థాన కమిటి సభ్యులు పాల్గొన్నారు.

# అంతర్గత రహదారుల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



పామూరు, మేజర్‌న్యూస్: అంతర్గత రహదారుల నిర్మాణాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని

## పువ్వాడినగర్‌లో సిసి రోడ్డుకు భూమి పూజ చేసిన పువ్వాడి

తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. సోమవారం పట్టణంలోని నెల్లూరు రోడ్డులోని పువ్వాడి నగర్ లో 80 లక్షల రూపాయల నిధులతో చేపట్టబోయే సిమెంట్ రోడ్డు రహదారుల నిర్మాణానికి నిర్మాణ పనులకు సంబంధించి భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాడి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గత ప్రభుత్వం రహదారులను విస్మరించిందని టిడిపి కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే రోడ్ల నిర్మాణాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. ఉపాధి హామీ పథకం నిధులతో పట్టణంలో ఐదు కోట్లతో 23రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మంజూరు చేయించారన్నారు. రోడ్ల నిర్మాణాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో తెలుగు రైతు ఒంగోలు పార్లమెంటు తెలుగు రైతు అధ్యక్షులు ఏలూరి వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీపీ పువ్వాడి తిరుపతమ్మ, పువ్వాడి వెంకటేశ్వర్లు (బిల్డర్), పువ్వాడి రామారావు, పువ్వాడి రామకృష్ణ, సయ్యద్ అమీర్ బాబు, షేక్. ఖాజా రంతుల్లా, పువ్వాడి జయమ్మ, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడినగర్ ప్రాంతవాసులు పాల్గొన్నారు.



## వాకర్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు బుక్స్ పంపిణీ

చీరాల, మేజర్‌న్యూస్: ఎన్.ఆర్ అండ్ పీఎం హై స్కూల్ చీరాల వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం స్కూల్ పిల్లలకు బుక్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హైస్కూల్ వాకర్స్ సభ్యులు దేవకి సుబ్బారావు మాట్లాడుతూ జాతీయ విద్యా దినోత్సవం సందర్భంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని పురస్కరించుకొని శ్రీ వల్లభాపురపు పిచ్చయ్య ఎయిడెడ్ అప్పర్ ప్రైమరీ స్కూల్ నందు విద్యార్థులకు లాంగ్ సైజ్ కాపీ రైటింగ్ బుక్స్, పలకలు, బలపాలు,పెన్సిల్, పెన్నులు, రబ్బర్లు, బిస్కెట్ ప్యాకెట్స్, స్వీట్స్ పంపిణీ చేయడం జరిగిందన్నారు.విద్యార్థులందరూ బాగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పోలుదాసు రామకృష్ణ, చారుగుల గురు ప్రసాద్, చెక్క చెన్న నారాయణ, దోగుపర్తి వెంకట సురేష్, వంగర పూర్ణచంద్రరావు, లాల్, సుబ్బారావు, శ్రీనివాసరావు, రామారావు, ఉపాధ్యాయులు ప్రభాకర్‌రావు, టి.లక్ష్మి ప్రతాప్, బాలకృష్ణ, శ్రీనివాసరావు, ప్రమీల విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలి జడ్జి కె.భరత్‌చంద్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: డిసెంబర్ 14న నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయాలని జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్‌చంద్ర అన్నారు. మంగళవారం కనిగిరి కోర్టు ఆవరణలో కనిగిరి కోర్టు పరిధిలో ఉన్న పోలీస్ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు .ఈ సమావేశంలో కనిగిరి మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి కె.భరత్ చంద్ర మాట్లాడుతూ రాజీ మార్గమే రాజమార్గమని అన్నారు. కక్షిదారులు రాజీ మార్గం ద్వారా కేసులు పరిష్కరించుకోనేటట్లు చూడాలని సూచించారు. వాది, ప్రతివాదులకు లోక్ అదాలత్ పై అవగాహన కలిగించి ఈ జాతీయ లోక్ అదాలత్ ను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోని కేసులను పరిష్కరించుకోనే విధంగా కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కోర్టు పరిధిలోని పోలీస్ సిబ్బంది, న్యాయ సేవాధికారసంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## కదిరి బాబురావు వ్యవసాయ విద్యార్థుల సేవా శిబిరం ముగింపు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: మండలంలోని కదిరిబాబు రావు వ్యవసాయ కళాశాలలో నాలుగవ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు వ్యవసాయ విశ్వవిద్యాలయం అదేశాలమేరకు తమవిద్యాభ్యాస శిక్షణలో భాగంగా వారం రోజులుగా శీలంవారిపల్లెలో నిర్వహిస్తున్న జాతీయ సేవాపథకం కార్యక్రమం శిబిరం సోమవారం ముగించారు. ఈసందర్భంగా వ్యవసాయ, ఉద్యాన కళాశాలల డీన్స్ డాక్టర్ పి.రఘుపతి, డాక్టర్ పి.వీరన్నగౌడ్, పలువురు మాట్లాడుతూ గత వారం రోజులుగా వ్యవసాయ విద్యార్థులు జాతీయ సేవాపథకం కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని అదే విధంగా విద్యార్థులకు సహకరించి కార్యక్రమంలో భాగస్వాములు అయిన గ్రామస్థులకు కళాశాల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు అన్నారు. జాతీయ సేవాపథకం కింద ఉచిత వైద్యశిబిరం,స్వచ్ఛభారత్, పరిసరాల పతిశుభ్రత,పెయింటింగ్, సాంకేతికతపై అవగాహన తదితర కార్యక్రమాలు నిర్వహించారు. జాతీయ సేవాపథకం ముగింపు కార్యక్రమంలో గ్రామస్థులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కళాశాలల డీన్స్ డాక్టర్ పి.రఘుపతి, డాక్టర్ పి.వీరన్నగౌడ్, ప్రోగ్రాం ఇంచార్జి అసిస్టెంట్ ప్రొఫెసర్ శ్రీవిద్య, కళాశాలల అధ్యాపక సిబ్బంది, గ్రామస్థులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పాఠశాలలో ఘనంగా నేషనల్ ఎడ్యుకేషన్ డే



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని కలుజువ్వలపాడు పంచాయతీలో గల లింగారెడ్డి కాలనీలో ఉన్న మండల ప్రాథమిక పాఠశాలలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.కెమౌలాలి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ మొట్ట మొదటి విద్యాశాఖ మంత్రిగా సుదీర్ఘకాలంగా పనిచేసే, విద్యాభివృద్ధికి యనలేని కృషి చేశారన్నారు. ఈయన మహాత్మా గాంధీ అడుగుజాడల్లో నడిచారన్నారు, విద్యార్థి దశ నుండి అనేక సాధక బాధకలు పడి, విద్యలో ఉన్నత స్థాయికి ఎదిగి, దేశానికి ఒక దిక్సూచిలా నిలిచాడన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎస్.కె మౌలాలి, ఉపాధ్యాయుడు ఎస్కే అల్లాబక్ష, విద్యార్థులు పాల్గొన్నారు.

## పల్లె పండుగ పనులు ప్రారంభం



జరుగుమల్లి మేజర్‌న్యూస్: ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ మండలంలో మూడు కోట్ల 15 లక్షల 17 పనులకు పల్లె పండుగ సిమెంట్ రోడ్లు డ్రైనేజీలకు పనులు నిధులు మంజూరైనట్టు పంచాయతీరాజ్ జేఈ శేషగిరి రావు తెలిపారు అయితే ఈ మండలంలో 17పనులు అనగా అక్కచెరువుపాలెం గ్రామంలో 20 లక్షలతో సతుకుపాడు గ్రామంలో రెండు పనులు గాను 35లక్షలతో కామేపల్లి గ్రామంలో రెండు పనులు గాను 40లక్షలతో రామచంద్రాపురం గ్రామంలో రెండు పనులు గాను 20 లక్షలతో నర్సింగ్ హెూల్ గ్రామంలో రెండు పనులు గాను 35 లక్షలు చిలుకూరుపాడు గ్రామంలో ఒక పని గాను 25లక్షలు చింతలపాలెం గ్రామంలో రెండు పనులు గాను 35 లక్షలతో పాలేటి పాడు గ్రామంలో రెండు పనులు గాను 30 లక్షల వ్యయంతో నందనవనం గ్రామంలో ఒక పని గాను 25 లక్షలతో వద్దినేనివారిపాలెం గ్రామంలో ఒక పనిగా 20 లక్షలు ఎడ్లూరుపాడు గ్రామంలో ఒక పనుగాను 40లక్షల వ్యయంతో గ్రామంలో సిమెంట్ రోడ్లు డ్రైనేజీలు పనులు ప్రారంభిస్తున్నట్టు పంచాయతీ రాజ్ శేషగిరిరావు పేర్కొన్నారు ఈ పనులు 2024 డిసెంబర్ నెల నాటికి ఈ పనులు పూర్తి చేయాలని జేఈ తెలిపారు.

## కామాక్షి చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో పూజలు



సిఎస్ పురం, మేజర్‌న్యూస్: కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా మండలకేంద్రమైన సిఎస్ పురంలోని శ్రీకామాక్షి సమేత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా దేవస్థానం అర్చకులు శ్రీకృష్ణశర్మ అధ్వర్యంలో స్వామివారికి పంచామృత ఫలాభిషేకం పూజలు నిర్వహించి అనంతరం పట్టువస్త్రాలు పూలమాలలతో అలంకరణ చేసి పూజలుచేశారు. కార్తీకమాసం రెండవ సోమవారం సందర్భంగా ఉదయం వేకువ జామున నుండి మహిళలు దేవస్థానం ఆవరణలో కార్తీక దీపాలు వెలిగించి అనంతరం అమ్మవారిని స్వామివార్లను దర్శించుకుని పూజలుచేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆలయ భూముల్లో అక్రమ కట్టడాలు తొలగింపు





మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురంలోని శ్రీలక్ష్మీ చెన్నకేశవస్వామికి చెందిన భూముల్లో ఆక్రమణలు తొలగించిన అధికారులు. సోమవారం సర్వే నంబర్ 206లోని 1.7 ఎకరాల్లో కోట్ల విలువచేసే భూముల్లో ఆక్రమణలు కూల్చివేత. ఈ కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## డిఎస్పీని మర్యాదపూర్వకంగా కలసిన షేక్ జిలానీ



చీరాల, మేజర్‌న్యూస్: చీరాల డిఎస్పీగా నూతనంగా ఛార్జ్ తీసుకున్న మోయిన్ నీ సోమవారం దళిత బహుజన పార్టీ జిల్లా అధ్యక్షుడు షేక్ జిలానీ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా షేక్ జిలానీ మాట్లాడుతూ చీరాల డివిజన్ పరిధిలో శాంతిభద్రతలు కంట్రోల్‌లో వుండేలా చూడాలని చీరాల పట్టణ ప్రజలకు ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా చూడాలని కోరారు.

## రూపు దిద్దుకుంటున్న హిందూ స్మశాన వాటిక అభివృద్ధి పనులు

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ఆదేశానుసారం జాండ్రపేటలోని దేవాంగపురి గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న హిందూ స్మశాన వాటిక జంగిల్ క్లియరెన్స్ పరిశుభ్రత అభివృద్ధి పనులను తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సిద్ధిబుచ్చేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శివసుబ్రహ్మణ్యం, కార్యదర్శి శ్రీనివాస రావు, టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు పృధ్వి లలిత మోహన్, బాపట్ల పార్లమెంట్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు రేణుకా కుమార్, గ్రామపార్టీ ప్రధానకార్యదర్శి సజ్జా సూర్య బాల నందం, మాజీ 13వ వార్డు మెంబర్ దున్న శేషలక్ష్మి, దివి రమేష్, పృధ్వి వెంకటేశ్వర్లు, ఉప్పుగంటి సాంబశివరావు, బిజెపి నాయకులు నాసిక శివాజీ తదితరులు పాల్గొన్నారు.

## క్యాన్సర్‌పై అవగాహన

కొండేపి మేజర్‌న్యూస్: మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా పెట్లూరు ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ అనూష మాట్లాడుతూ 35ఏళ్ళు దాటిన ప్రతి ఒక్కరు ఎక్కువగా క్యాన్సర్ బారిన పడుతున్నారన్నారు. తొలి దశలోనే గుర్తించి సరైన వైద్యం తీసుకుంటే క్యాన్సర్ అనే మహమ్మారి బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో కొండపి ఎమ్ఈవో సురేఖ అంగన్వాడి సూపర్వైజర్ మాధవిలత విక్టోరియా రాణి సూపర్వైజర్ లక్ష్మీ నారాయణ అంగన్వాడీ టీచర్లు ఆశా వర్కర్లు ఎం ఎల్ హెచ్పీలు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# 24న కళామిత్ర మండలి 18వ వార్షికోత్సవ వేడుకలు

## కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ అన్సారియా, ఎంపి మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలులోని ఎన్టీఆర్ భవన్‌లో ఈనెల 24న నిర్వహించబోయే కళామిత్ర మండలి 18వ వార్షికోత్సవ వేడుకలకు సంబంధించిన కరపత్రాలను ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివా సులురెడ్డితో పాటు జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియాలు ఆవిష్కరించారు. సోమవారం సెయింట్ థెరిస్సా పాఠశాల ఆవరణలో కరపత్రాల ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నిరంతరం తెలుగుభాష కోసం కృషి చేస్తూ, ఎంతోమందిని ఇతర రాష్ట్రాల నుంచి, అన్ని జిల్లాల నుంచి ఆహ్వానించి వారికి పురస్కారాలను అందివ్వడం సంతోషమని, ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షుడు డాక్టర్ నూనె అంకమ్మరావును, అవార్డ్స్ కమిటీ చైర్‌పర్సన్, నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణలను అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలకు ఎల్లప్పుడూ తమవంతు సహాయ సహకారాలు ఉంటాయని ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి తెలిపారు. ఇంకా ఈకార్యక్రమంలో మేయర్ గంగాడ సుజాత, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డాక్టర్ నాగభైరవ ఆదినారాయణ, శ్రీ కృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షుడు కుర్రా ప్రసాద్‌బాబు, ప్రముఖ కవి యు.వి.రత్నం, యువ కవయిత్రి బీరం అరుణ తదితరులు పాల్గొన్నారు. సభలో ప్రముఖ సాహితీ వేత్త, రచయిత కె.శివారెడ్డికి నూనె వెంకాయమ్మ-వెంకటరత్నం స్మారక జీవన సాఫల్య పురస్కారాన్ని ప్రదానం చేయడంతో పాటు ఇంకా జాతీయ స్థాయిలో మొత్తం పది మందికి కళామిత్ర ప్రతిభా పురస్కా రాలను ప్రముఖుల చేతులమీదుగా అందజేస్తున్నట్లు తెలియజేశారు. ఈ సభలో కవులు, రచయితలు, కళాకారులు సాహిత్యాభిమానులు విరివిగా పాల్గొని సభను జయప్రదం చేయాలని వారు కోరారు.

# ఉపాధి పథకం నిర్ధేశిత లక్ష్యాలను అధిగమించాలి: కలెక్టర్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జిల్లాలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులను నిర్దేశించిన లక్ష్యాల మేరకు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫెరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్.గోపాల క్రిష్ణ, సంబంధిత శాఖల అధికారులతో ఉపాధి నిధులతో చేపట్టిన పనుల పురోగతి, ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార పురోగతి, వివిధ శాఖలకు సంబంధించిన కోర్టు కేసులు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల ద్వారా చేపట్టిన పనుల పురోగతి గృహ నిర్మాణాల పురోగతిపై క్షేత్రస్థాయిలో రెవెన్యూ డివిజనల్ అధికారులు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహసీల్దార్లు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీడీ, ఏపీవో, డీఈ, ఈఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వంద రోజుల కార్యాచరణ ప్రణాళిక లో భాగంగా జిల్లాలో 5771 ఇళ్ళ నిర్మాణాలు పూర్తి చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించగా, ఇప్పటి వరకు 606 ఇళ్లు పూర్తి కాగా మిగిలినవి వివిధ స్టేజ్‌లలో వున్నాయని, వీటన్నింటిని డిసెంబర్ 20 నాటికి పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ వీడియో కాన్ఫెరెన్స్‌లో జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, ఫారెస్ట్ సెటిల్మెంట్ ఆఫీసర్ లోకేశ్వర రావు, డ్వామా పిడి జోసఫ్ కుమార్, సిపిఓ వేంకటేశ్వర రావు, డిపిఓ వెంకట నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ సురేష్ కుమార్, జిల్లా ఉపాధి కల్పన అధికారి భరద్వాజ్, తదితరులు పాల్గొనగా, క్షేత్ర స్థాయి నుండి రెవిన్యూ డివిజనల్ అధికారులు, ఎంపి డిఓలు, తహసీల్దార్లు, సంబంధింత శాఖల మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ గోకుల గోపాలకృష్ణ భగవాన్ దేవాలయంలో మాగుంట పూజలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు మస్తాన్ దర్గా సెంటర్లోని శ్రీ గోకుల గోపాల కృష్ణ భగవాన్ దేవాలయంలో కార్తీకమాసం సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలో ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మాగుంట తాతా ప్రసాద్, గొర్రెపాటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# మాగుంట చొరవతో ఎన్.అగ్రహారం రైల్వే గేటుకు మోక్షం

## అనుమతించిన రైల్వే జనరల్ మేనేజరు

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు ెంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి అభ్యర్ధనపై, గతి శక్తి పథకం కింద మంజూరైన ఒంగోలు ఎన్.అగ్రహారం రైల్వే గేటు ఎల్‌సి నెంబరు 207 వద్ద అండర్ బ్రిడ్జి నిర్మాణానికి మొత్తం రైల్వే నిధులతో నిర్మించేందుకు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజరు సోమవారం అనుమతించారు. సదరు బ్రిడ్జి నిర్మాణానికి సంబంధించి అన్ని చర్యలు తీసుకోవాలని రైల్వే అధికారులను ఆయన ఆదేశించినట్లు మాగుంట కార్యాలయ ప్రతినిధి భవనం సుబ్బారెడ్డి ప్రకటన ద్వారా తెలియజేశారు.




## రోటరీ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవం



అద్దంకి,మేజర్‌న్యూస్:రోటరీ క్లబ్ సింగరకొండ ఆధ్వర్యంలో జాతీయ విద్యా దినోత్సవ కార్యక్రమాన్ని సోమవారం స్థానిక రోటరీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా భారతదేశ ప్రధమ కేంద్ర విద్యా శాఖ మంత్రి పండిట్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ 126 వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రటరీ చుండూరి మురళీ సుధాకరరావు, ట్రెజరర్ మలాది శ్రీనివాసరావు, అలహరి హరిప్రసాద్, పసుపులేటి ఆంజనేయులు, ఊటుకూరి రామకోటేశ్వరావు, కాకర్ల వెంకటేశ్వర్లు, బాచిన పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరిలో జాతీయ విద్యాదినోత్సవం



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలో మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా జాతీయ విద్యా దినోత్సవాన్ని సోమవారం ఘనంగా జరుపుకున్నారు. ముందుగా మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పురపాలక సంఘం చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్,కమిషనర్ డానియెల్ జోషఫ్ మాట్లాడుతూ ఆజాద్ మొదటి విద్యా మంత్రిగా స్వాతంత్రం అనంతరం దేశంలోని గ్రామీణ పేదలకు,బాలికలకు విద్యను అందించడంపై ఆయన కృషి చేశారని ఆయన విద్యా అభివృద్ధికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు,మేనేజర్ ప్రసాద్ సచివాలయం సిబ్బంది, పురపాలక సిబ్బంది, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పరిషత్ హై స్కూల్‌లో ....



మార్కాపురం, మేజర్‌న్యూస్: జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మార్కాపురం లో సోమవారం 11 నవంబర్ తేదీన స్వతంత్ర భారత దేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి భారతరత్న మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137 వ జయంతి సందర్భంగా జాతీయ విద్య దినాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు మునగాల చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది . ముందుగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ ఉర్దూ సయ్యద్ సమీఉల్లా బాష మౌలానా అబుల్ కలాం ఆజాద్ వ్యక్తిగత విషయాల గురించి విద్యార్థులకు సభాముఖంగా తెలియజేశారు.

## ఘనంగా జాతీయ విద్యాదినోత్సవం

పెద్ద దోర్నాల. మేజర్ న్యూస్ పెద్ద దోర్నాల మండలంలోని చిన్న దోర్నాల మండల పరిషత్ ప్రాథమి కోన్నత పాఠశాల నందు జాతీయ విద్యా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు. మ,ండ్ల శ్రీనివాసులు. మాట్లాడుతూ. సోమవారం 16 వ జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకుని అబుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రముఖ భారత స్వాతంత్ర్య సమరయోధుడు, నిష్కళంక దేశభక్తుడు,బహుభాషా కోవిదుడు , విద్వత్కవివరేణ్యుడు, విద్యాభివృద్ధికి నిరంతరం తోడ్పడిన గొప్ప విద్యావేత్త , ఇండియా విన్స్ ఫ్రీడమ్ అనే గ్రంథర చయిత, గాంధీజీగారిచే భారతప్లేటో అని, ఆజాద్ కొనియాడారు, ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సి. చైర్మన్. సుబ్బారావు. ఉపా ధ్యాయులు. విద్యార్థులు పాల్గొన్నారు.

# సాంకేతిక పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించాలి



సింగరాయకొండ, మేజర్‌న్యూస్: వ్యవసాయంలో సాంకేతిక పద్ధతులను ఎప్పటికప్పుడు రైతులకు అవగాహన కల్పించాలని ఆత్మ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం సింగరాయకొండ సబ్ డివిజన్ పరిధిలోని జరుగుమల్లి, కొండేపి, పొన్నలూరు, సింగరాయకొండ మండలాల వ్యవసాయ అధికారులకు, వ్యవసాయ విస్తరణాధికారులకు, రైతు సేవా కేంద్ర సిబ్బందితో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవసాయ శాఖ ద్వారా అమలవుతున్న ప్రభుత్వ పథకాలను రైతులకు ఎప్పటికప్పుడు చేరవేయాలన్నారు. రైతు సేవా కేంద్ర సిబ్బంది వారి గ్రామ పరిధిలో రైతులు సాగు చేసే పంటలపై సాంకేతిక పరిజ్ఞానాన్ని కలిగి ఉండి రైతులకు ఎప్పటికప్పుడు సాంకేతిక సలహాలు, సూచనలు అందిస్తూ రైతు అభ్యున్నతికి తోడ్పడాలన్నారు. భూసార పరీక్ష ఫలితాలను రైతులకు తెలియపరచి, రైతు పొలంలో ఏ పంట దిగుబడినిస్తుందో, పంటకు రసాయనక ఎరువులను తగ్గించి సేంద్రీయ ఎరువుల విధానం ద్వారా ఎక్కువ దిగుబడి సాధించే విధంగా అవగాహన కల్పించాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారులు ఏ.శైలజ రాణి, వి.వి.శేషమ్మ, డివిజన్ పరిధిలోని వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## నాగేశ్వరరావు జన్మదిన వేడుకలలో బీజేపీ నాయకులు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణ భారతీయ జనతా పార్టీ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వరరావు 57 వసంతాలు పూర్తి చేసుకొని 58 వసంతంలో అడుగుడుతున్న సంధర్భంగా గిద్దలూరు పట్టణంలో గర్రె వారి వీది లో వారి గృహంనందు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియ చేయడం జరిగింది. అంతే కాకుండా వారు మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని, ఆ భగవంతుడు ఆయు ఆరోగ్యాలు అష్ట ఐశ్వర్యాలు కల్గించాలని, వారు మరిన్ని ఉన్నత పదవులు అలంకరించాలి అని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జెవి నారాయణ, పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్,



పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ, జిల్లా ఒబిసి కార్యవర్గ సభ్యులు వీర చక్రం, పట్టణ ట్రెజరర్ నూకల వాసు, జిల్లా ఎస్సీ మోర్చ ప్రధాన కార్యదర్శి మట్టేమల్ల పుల్లయ్య, సీనియర్ నాయకులు రమేష్, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్ పాల్గొనడం జరిగింది.

## ఈ నెల 16న జరగనున్న ఎమ్మార్పీఎస్ సభకు తరలి రావాలి

రేపల్లే, మేజర్‌న్యూస్: మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మన్యశ్రీ ఉసు రుపాటి బ్రహ్మయ్య మాదిగ ఆదేశాల మేరకు ఎం ఆర్ పి ఎస్ ఆవిర్భవించి 30 సంవత్సరాలు పూర్తయిన సందర్భాన్ని పురస్కరించుకొని మాదిగప్రజల వున్నతికై ఆమరులైనజాతి ముద్దు బిడ్డలను స్మరించుకుని,తొలి తరం నాయకత్వాన్ని గౌరవించుకొని,వారియొక్కఅనుభవాలను,సలహాలను పంచుకుంటూ భవిష్యత్ కార్యాచరణ నిర్మించు కొని బలంగా ముందుకు సాగే దానిలో భాగంగా ఈ నెల 16(శనివారం ) విజయవాడ గాంధీనగర్ ఫిల్మ్ ఛాంబర్ నందు సమావేశం ప్రారంభమవుతుందని ఎం.ఆర్.పి.ఎస్ రాష్ట్ర నాయకులు దున్నా రాబర్ట్ మాదిగ తెలిపారు. సోమవారం రేపల్లె పట్టణం బస్టాండు సెంటర్లో మాజీ ఉప ప్రధాని డా.బాబుజాగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద రాష్ట్ర నాయకులు దున్నా రాబర్ట్ మాదిగ ఆద్వర్యంలో కరపత్రం ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాబర్ట్ మాట్లాడుతూ కావున గుంటూరు జిల్లా లో వుండబడిన ముఖ్య నాయకులు,కార్యకర్తలు, సానుభూతి పరులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సమావేశం ను జయప్రదం చేయవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో



రాష్ట్ర నాయకులు ఏటుకూరు విజయ్ కుమార్ మాదిగ, రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ చిలువూరు నాగరాజు మాదిగ, గుంటూరు జిల్లా ఇన్చార్జి కొమరాల శ్రీనివాస్ మాదిగ, గుంటూరు జిల్లా అధ్యక్షులు కిన్నెర నాగరాజు మాదిగ, ప్రధాన కార్యదర్శి వలెటీ భూషణం మాదిగ, నీయోజక వర్గ అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ జూలకంటి బుజ్జిబాబు మాదిగ, నగర అధ్యక్షులు ఆలూరి బాపూజీ మాదిగ,కారుమూరు ఏసురత్నం మాదిగ, నందేటి నరేష్ మాదిగ, అరుంబాక రవిబాబు మాదిగ, చింతగుంట్ల రాజా రత్నం మాదిగ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధం చదలవాడ గురవయ్య

హనుమంతుని పాడు మేజర్ న్యూస్ మండల పరిధిలోని కూటా గుండ్ల గ్రామంలోని మాలపల్లెలో మాలల చైతన్య సమావేశం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా అంబేద్కర్ ధర్మ పోరాట సమితి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చదలవాడ బాల గురవయ్య గారు పాల్గొని మాట్లాడుతూ 2000 సంవత్సరంలో తెచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని 2005వ సంవత్సరంలో భారత సుప్రీంకోర్టు కొట్టివేసింది ఎవరైనా దళితులు అభివృద్ధి చెందలేదని భావిస్తే వారి సమగ్ర అభివృద్ధికి పథకాలు ఉపయోగపడవు ఈ కార్యక్రమంలో కనిగిరి నియోజకవర్గం మాలల ఐక్యవే దిక అధ్యక్షులు స్వర్ణ యానాది కార్యదర్శి కలవకూరి శాం తరాజు ఎస్సీ



వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి అధ్యక్షులు కొటికల బాలబాదుర్ల కార్యదర్శి కోటపాటి రమణ దమ్ము శ్రీనివాసులు వేము వెంకయ్య నాగేంద్ర గొటెముకుల రాజు కనపర్తి నాగరాజు కొటికల చెన్న కృష్ణయ్య పాల్గొన్నారు.

## మద్యం సేవించి వాహనాలు నడపడం ప్రమాదం

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వేములుపాడు గ్రామం వద్ద విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహన తనిఖీలు నిర్వహించి ఈ-చలాన్‌లు విధించిన హనుమంతునిపాడు ఎస్సై మాధవరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడపడం వలన ప్రమాదాలకు గురవుతున్నారని ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించి వాహనాల నడపాలని అన్నారు. ఇన్సూరెన్స్ బండి పత్రాలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వాహనదారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## పొగాకు బదులు చిరుధాన్య పంటలు వేసుకోవాలి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని రామగోపాల్పురం కెపి అగ్రహారం గ్రామాల్లో సోమవారం నాడు మండల వ్యవసాయ అధికారి రంగకృష్ణ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కనిగిరి ఏడిఏ వెంకటరమణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు పంటకు ప్రత్యామ్యంగా చిరుధాన్యాల పంటలు పప్పు జాతి పంటలను వేసుకోవాలని ఆయన అన్నారు. ప్రధాన మంత్రి ఫసల్ బీమా గురించి రైతులుగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 15,16 తేదీల్లో శిక్షణా తరగతులు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: గ్రామ పంచాయతీల అభివృద్ధి నిర్వహణపై స్థానిక మండల ప్రజా పరిషత్ సమావేశహాలు నందు ఈనెల 15, 16వ తేదీలలో శిక్షణా తరగతులు నిర్వహించినట్లు ఎంపీడీవో వి.జ్యోతి తెలిపారు. శిక్షణ తరగతులకు గ్రామపంచాయతీ కార్యదర్శులు, సచివాలయం కార్యదర్శులు, పంచాయితీలకు అనుబంధ శాఖ అధికారులు తప్పక హాజరుకావాలని ఆమె తెలిపారు.

## పుష్పాలంకరణ వేడుకల్లో టీడీపీ నాయకులు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: సోమవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణానికి చెందిన మండల తెలుగుదేశం నాయకులు మన్నేపల్లి సురేష్, స్వాతి దంపతుల కుమార్తె మన్నేపల్లి లాస్యశ్రీ పుష్పాలంకరణ వేడుకల్లో మండలానికి చెందిన పలువురు నాయకులు, అభిమానులు పాల్గొని కుమారి లాస్యశ్రీని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని పలువురు నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే చంద్రశేఖర్‌కి శుభాకాంక్షలు



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులైన ఎర్రగొండపాలెం శాసనసభ్యులు తాడిపత్రి చంద్రశేఖర్‌కి గుమ్మ యల్లేష్ యాదవ్‌కి హార్థిక శుభాకాంక్షలు తెలిపారు.

## మిడ్వెస్ట్ గ్రానైట్‌పై చర్యలు తీసుకోవాలి

చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి మండల పరిధిలోని ఏపీఎండిసి భూములలో అత్యంత విలువైనటువంటి గ్రానైట్ నిక్షేపాలు ఉన్న నేపథ్యంలో ఈభూములను మిడ్ వెస్ట్ గ్రానైట్ గత 20 సంవత్సరముల నుండి క్వారీయింగ్ చేస్తున్నది.ఈ కాలం చేసిన అక్రమ వ్యాపారాలపై విచారణ జరిపి యాజమాన్యం పై తగు చర్యలు తీసుకోవాలని సిఐటియు ప్రకాశం జిల్లా అధ్యక్షుడు ,ది చీమకుర్తి ఏరియా గ్రానైట్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు కాలం సుబ్బారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా ఇతర క్వారీలకుసబ్ లీజులకు ప్రభుత్వ అండతో ఇప్పటివరకు నడిపిన సందర్భాలు చాలా ఉన్నవి. లీజు స్థలము కాక అదనంగా ఉన్న భూమిలో కూడా పర్మిషన్ లేకుండా అక్రమ క్వారీయింగ్ చేపడుతున్నటువంటి పరిస్థితి ఉన్నది. వచ్చిన రాయిని రాయల్టీ కట్టి ఎగుమతి చేయటం, అట్లనే స్థానికంగా కటింగ్ పాలిషింగ్ పరిశ్రమ ఏర్పాటు చేసి కటింగ్ చేసి అమ్ముకోవటం చేయటం అనేది ఒప్పందంలో భాగం .కానీ మిడ్ వేస్ట్ యాజమాన్యం ఈ నిబంధనలకు పూర్తిగా తిలోదకాలు ఇచ్చింది. స్థానిక నిరధ్యోగులకు ఉధ్యోగాల కల్పన అనేవిషయాన్ని పట్టించుకోలేదు. గత ,ఇప్పటి ప్రభుత్వాలని అడ్డం పెట్టుకొని ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తనకున్న బంధుత్వం ఇతరత్రా ఉపయోగించుకొని అక్రమ వ్యాపారం చేస్తూ కోట్లాది రూపాయలు ప్రభుత్వానికి నష్టం చేస్తూ ఉన్నా ప్రభుత్వ పెద్దలు తమ వాటాలు పుచ్చుకొని చూస్తూ కూర్చున్నారు .వారి వాటాల వారు పుచ్చుకొని ఈ అక్రమ వ్యాపారానికి ఆమోదముద్రలు వేస్తావున్నారు. రాయల్టీ కట్టించుకొని పర్మిట్లీవ్వాల్సిన మైనింగ్ శాఖ లంచాలకి అలవాటు పడి పట్టించుకోవడం మానేసిన ఫలితంగా ఏపిఎండిసి భూములలో మిడ్ వెస్ట్ గ్రానైట్ కంపెనీ వెలికి తీసిన మెటీరియల్ ఎక్కువ భాగం లాట్లు పేరుతో అక్రమ వ్యాపారం చేస్తా ఉంది. ఈ విషయం ప్రభుత్వ పెద్దలకు అధికారంలో ఉన్నటువంటి అధికారులలకు, ఏపీఎండిసి పెద్దలకు అందరికీ తెలిసి జరుగుతా ఉన్నా దీని నివారించటంలో అందరూ నిమ్మకు రెత్తిపోయినట్లు ఉన్నారు .ఫలితంగా మిడ్ వెస్ట్ యాజమాన్యం ఇస్టారాజ్యమై ఉన్నది .రాష్ట్ర ప్రభుత్వానికి రావలసిన ఆదాయం కోట్ల రూపాయల్లో గండి కొడతా ఉంది .స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని అటువంటి విషయం కూడా పట్టించుకోలేదు. కార్మికుల చేత పనిచేయుచుకుంటూ దోపిడీపర్వానికి అడ్డే లేదన్నట్లుగా వాళ్ళ యొక్క అక్రమ వ్యాపారాన్ని కొనసాగిస్తా ఉన్నారు .

## ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి



కొత్తపట్నం, మేజర్‌న్యూస్: దేశంలో అనేక విద్యా సంస్క రణలు తీసుకొచ్చిన మొదటి వ్యక్తి మౌలానా అబుల్ కలాం ఆజాద్ అని ప్రధానోపాధ్యాయురాలు ఎం.శ్రీదేవి అన్నారు. సోమవారం జాతీయ విద్యా దినోత్సవం పురస్కరించుకొని మౌలానా అబుల్ కలాం ఆజాద్ 137వ జయంతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల హెచ్ఎం ఎం.శ్రీదేవి అధ్యక్షత వహించారు. తొలుత మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సం దర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఆజాద్ స్వాతంత్రం వచ్చిన తర్వాత మొట్టమొదటి విద్యా శాఖ మంత్రి, విద్యావేత్త, బహుభాషా కోవిదుడని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన డిబిట్ కాంపిటేషన్ నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. స్కౌట్స్ అండ్ గైడ్స్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరం స్వచ్ఛ సేవలో పాల్గొన్న స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులకు సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఫస్ట్ అసిస్టెంట్ రమేష్ బాబు, ఆంగ్ల ఉపాధ్యా యులు జిలాని బాషా, స్టాఫ్ సెక్రటరీ హరిబాబు, స్కౌట్స్ అండ్ గైడ్స్ తరుపున ఉపాధ్యా యు లు వెంకట్రావు, శేషారావు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# కోర్టు ఆదేశాలు పాటించండి: విన్నకోట సత్యప్రసాద్



బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణ పరిధిలో నేషనల్ హైవే 216 రోడ్డు నందు విగ్రహాలు స్థాపించరాదని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసి ఉన్నదని బాపట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు న్యాయవాది విన్నకోట సత్యప్రసాద్ బాపట్ల జిల్లా కలెక్టరేట్ కార్యాలయం నందు నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కారం వేదికలో కలెక్టర్ జె.వి మురళి కి అర్జీ అందించారు. ఈ సందర్భంగా విన్నకోట మాట్లాడుతూ కోర్టు ఆదేశాల ప్రకారం తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల నందు జాతీయ రహదారులలో ఎటువంటి విగ్రహాలు స్థాపించ రాదని జీవో నెంబర్ 18, 2013 ఫిబ్రవరి 18 న వెలువ డిన జీవో ఆధారంగా ఎన్ హెచ్ 216(214%) బాపట్ల పట్టణంలో నుండి వెళ్తున్న రహదారి నందు విగ్రహాలపై కోర్టు తీర్పునిచ్చిందని తెలిపారు. కోర్టు ఆదేశాల పత్రాలు కేంద్ర మంత్రి నితిన్ ఘట్కారీకు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు, పోస్ట్ ద్వారా పంపించి ఉన్నానని తెలిపారు. పురపాలక సంఘ కార్యాలయం నందు ఆర్.టి.ఐ చట్టం ద్వారా సమాచారాన్ని కోరామని వారు తెలిపిన ప్రకారం విగ్రహ ఏర్పాటుకు ఎటువంటి తీర్మానాలు చేయలేదని, సర్కిల్స్ నామకరణం విషయమై రిజిస్టర్ అండ్ రికగ్నైజ్డ్ పార్టీస్ తో సమావేశం నందు చర్చించారని. 2019 ఆగస్టు నుండి ఎటువంటి సర్కిల్సుకో నామకరణాలు చేయలేదని విగ్రహాలు క అనుమతి ఇవ్వలేదని పురపాలక సంఘం సమాచార హక్కు చట్టం అథారిటీ అధికారి తెలిపి ఉన్నారని తెలియజేశారు. మేము ఎటువంటి రాజకీయ పార్టీలకు వ్యతిరేకం కాదని అలా అని అనుకూలము కాదని ప్రజల సౌకర్యార్థం కోర్టు ఆదేశాలు పాటించాలని సూచించారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం చేద్దాం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: ప్రజా సమస్యల పరిష్కానికై పోరాటం చేద్దామని సీపీఐ జిల్లా కార్యదర్శి తన్నీరు సింగరకొండ పిలుపునిచ్చారు. సీపీఐ జిల్లా కార్యాలయంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు దొంతిబోయిన వెంకటేశ్వరరెడ్డి అధ్యక్షతన సోమవారం జిల్లా సమితి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్సీ జల్లి విల్సన్ ముఖ్యఅతిధిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు. అనంతరం సింగరకొండ మాట్లాడుతూ డిసెంబర్ 26 సీపీఐ పార్టీ శత వార్షికోత్సవ వేడుకలను జిల్లాలోని గ్రామ గ్రామన ఘనంగా నిర్వహించాలన్నారు. ఈ నెల 18వ తేదీన జిల్లాలో ఉన్న ప్రతి సచివాలయాల్లో పేదల కు ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరుతూ అర్జీలు అందించాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అన్నీ అమలు చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో నిత్యం సమస్యలతో ప్రజలు అల్లాడుతున్నారని తాగునీరు సాగునీరు లేక గ్రామీణ రైతులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రజాప్రతినిధులు అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గానికి ప్రత్యేక ఆహ్వానితులుగా జేబీ శ్రీధర్, బావిరెడ్డి ప్రభాకర్ రావు, మేడా వెంకట్రావు, కేవిఎల్‌డీ ప్రసాద్‌లను ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా పలువురిని జిల్లా కౌన్సిల్‌కు పలువురిని ఎన్నుకున్నారు.మామిడిబత్తుల ఆశోక్ బాపట్ల పట్టణ కార్యదర్శి, ఏటగిరి శ్రీనివాసులు, అద్దంకి నాగేశ్వరరావు (బీకేఎంయూ), జె.రత్నకుమారి, మేకల వెంకాయమ్మ (ఎన్.ఎఫ్,ఐ.డబ్లు) మేకల బిజిలిబాబు, దోమా రాజారెడ్డి (ఏఐవైఎఫ్) లను ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు.

జిల్లా నూతన కార్యవర్గ సభ్యులు :

తన్నీరు సింగరకొండ (సీపీఐ జిల్లా కార్యదర్శి) తుమ్మల పూర్ణచంద్రశేఖర్ ( అద్దంకి నియోజకవర్గ కార్యదర్శి), చిరమల ప్రకాష్‌బాబు ( చీరాల నియోజకవర్గ కార్యదర్శి) , బక్కా వెంకటరామకృష్ణారెడ్డి ( బాపట్ల నియోజకవర్గ కార్యదర్శి), బండారు శ్రీనివాసరావు (వేమూరు నియోజకవర్గ కార్యదర్శి) బత్తుల శామ్యూల్ (ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి), జె.రత్నకుమారి (ఎన్.ఎఫ్.ఐ.డబ్లు) , ఏటగిరి శ్రీనివాసులు ( వ్యవసాయ కార్మిక సంఘం) , నంబూరి సత్యం (రేపల్లె)లను ఏకీగ్రవంగా ఎన్నుకున్నారు.

# పేస్‌లో 'లీగల్ రైట్స్ ఫర్ ఎవరీ గర్ల్'పై అవగాహన



టంగుటూరు, మేజర్‌న్యూస్: స్థానిక పేస్ ఇంజనీరింగ్ కళాశాలలో లీగల్ రైట్స్ ఫర్ ఎవరీ గర్ల్ అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మిస్సెస్ ఎంహెచ్ దీప లత ఎల్ఎల్‌బి అడ్వకేట్ ఇన్ ఏపీ హైకోర్టు అండ్ సుప్రీంకోర్టు, మిస్టర్ సిహెచ్ సురేష్ బాబు బిఏఎల్ఎల్‌బి అడ్వకేట్ ఇన్ ఏపీ హైకోర్టు పాల్గొన్నారు ఆమె మాట్లాడుతూ మహిళలు తమ జీవితంలో మెరుగైన స్థాయిని చేరుకోవడానికి సమాజంలో అనేక ఇబ్బందికర పరిస్థితిని ఎదుర్కోవ డానికి, ధైర్యంగా అనేక అంశాలను అధిగమించడానికి మన రాజ్యాంగంలో ఉన్న మహిళా హక్కులను తెలుసుకోవాలని, అదే విధంగా మహిళా హక్కులు తెలుసుకోవడమే కాక వాటిని వినియోగించుకోమని తెలియజేశారు. అదేవిధంగా సురేష్ బాబు మాట్లాడు తూ ఎక్కడైనా ఎప్పుడైనా పరిస్థితుల్ని ధైర్యంగా ఎదు ర్కోవాలని తెలియజేశారు. కొంతమంది విద్యార్థులు తమ జీవితంలో జరిగిన అనుభవాలను వారికి తెలి యచేశారు. ఈ కార్యక్రమంలో మా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ మద్దిశెట్టి శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, అకడమిక్ డీన్ డాక్టర్ సి.వి.సుబ్బా రావు, డీన్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కే.రూప అక్కేష్, అడ్మిషన్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, ఏవో ఎం.రమణ బాబు, ఉమెన్ ఎంపవర్మెంట్ కన్వీనర్ వైష్ణవి, కళాశాల మహిళా సిబ్బంది, పాలిటెక్నిక్ కళాశాల మహిళా సిబ్బంది, విద్యార్థినీలు, ఎంబీఏ మహిళా సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# చిన్నారి అత్యాచార ఘటన నిందితులను అరెస్టు చేయాలి




టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కారు మంచి హైస్కూల్లో 4వ తరగతి చదువుతున్న చిన్నారి అత్యాచార ఘటనపై నిస్పక్షపాతంగా విచారణ జరపకుండా, సంఘటన జరిగి నాలుగు రోజులు గడు స్తున్నప్పటికీ నిందితులను అరెస్టు చేయని అధికా రులపై చర్యలు తీసుకోవాలని ప్రగతిశీల మహిళా సంఘం (పిఓడబ్ల్యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పద్మ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం ఒంగోలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి, అనంతరం గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌ని కలిసి వినతి పత్రం సమర్పించారు. పద్మ మాట్లాడుతూ బాలిక మీద అత్యాచారం జరిగినట్లుగా మా పరిశీలనలో తేలిందని, దీనిని ధ్రువీకరించాల్సిన పోలీసులు, గవర్నమెంట్ హాస్పటల్ వైద్యులు వారి పరిశీలనలో తేల్చిన అంశాల ను బయట పెట్టడం లేదన్నారు. సంఘటన జరిగే ఐదు రోజులు అయినప్పటికీ, జిల్లా విద్యాశాఖ అధికారి ఆ గ్రామ హైస్కూల్‌కు పోయి విచారణ చేపట్టింది లేదన్నారు.. కనుక ఈ కేసులో డీఈవో అని కూడా ముద్దాయిగా చేర్చాల్సిన అవసరం ఉందన్నారు. అదేవి ధంగా స్థానిక రాజకీయ నాయకులు దీని రాజకీయంగా వాడుకుంటున్నారన్నారు, ఇందులో పోలీసులు కూడా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. జిల్లా కలెక్టర్‌గా మీరు సత్వరమే స్పందించి, నిష్పక్షపాతంగా విచారణ చేయించి, కీచక ఉపాధ్యాయుడిని శిక్షించి, బాలికకు న్యాయం చేయాలని, అదేవిధంగా భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు జరగకుండా మహిళలు, చిన్నారులకు రక్షణ కల్పించే విధంగా పటిష్టంగా చట్టాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిడియస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, జిల్లా అధ్యక్షులు సిహెచ్ శ్యామ్, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా కార్యదర్శి వాకా మంజుల, మహిళా సంఘం నాయకులు చిట్టిపాటి పద్మ, వేణి, ఎస్.సీతారావమ్మ, అమ్మాజీ, చందన, మహేశ్వరి, అరుణోదయ రాష్ట్ర అధ్యక్షుడు చొప్పర జాలన్న, సిపిఐ (ఎంఎల్ )న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్, రంగారావు, తిరుమల రావులు పాల్గొన్నారు.

## విద్యుత్ అధికారుల ఆకస్మిక తనిఖీలు



మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలో సోమవారం విద్యుత్ శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. విద్యుత్ శాఖ అధికారులు 41 బృందాలుగా విడిపోయి సుమారు 32 గ్రామాలలో 1445 సర్వీసులు ఇన్స్పెక్షన్ చేయడం జరిగింది. ఈ తనిఖీలలో అనధికారికంగా వాడుతున్న, మాల్ ప్రాక్టీస్ కేసులు, అధిక లోడు వినియోగిస్తున్న వినియోగదారులు మీద కేసులు రాయడం జరిగింది. సుమారు 63 కేసులకు గాను ఒక లక్ష 67 వేల రూపాయలు అపరాధ రుసుము విధించడం జరిగింది. ఈ తనిఖీలు విద్యుత్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్కాపురం పి.వి. నాగేశ్వర రావు, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, డీపీఈ, ఒంగోలు హైమా వతి ఆధ్వర్యంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, మార్కాపురం ఎస్‌సియా నాయక్, అసిస్టెంట్ ఎగ్జిక్యూ టివ్ ఇంజనీర్, మార్కాపురం రూరల్ వై.నాగేంద్ర, డిప్యూ టీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కంభం, గిద్దలూరు వివిధ మండలాల ఏఈలు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయం: షేక్ సైదా

ఒంగోలు, మేజర్‌న్యూస్: భారతరత్న, ప్రముఖ స్వాతంత్ర సమరయోధులు భారతదేశ మొట్టమొదటి విద్యాశాఖ మంత్రి అబుల్ కలాం ఆజాద్ సేవలు చిరస్మరణీయమని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా అన్నారు. సోమవారం ఒంగోలు జిల్లా పార్టీ కార్యాలలో జరిగిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136వ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అబుల్ కలాం ఆజాద్ స్వతంత్ర సంగ్రామంలో పాల్గొని 10 సంవత్సరాల పాటు జైలు జీవితం గడిపిన గొప్ప దేశ భక్తుడని, మొట్టమొదటి విద్యాశాఖమంత్రిగా విద్యా




వ్యవస్థలో సమూలమైన మార్పులు తెచ్చిన మహా మేధావి, జర్నలిస్టుగా, సాహితీవేత్తగా, మానవత్వం మూర్తిభవించిన మహనీయునిగా చరిత్రకు ఎక్కారని సైదా కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఏఐయు డబ్ల్యుసీ చైర్మన్, దర్శి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త కైపు వెంకటకృష్ణారెడ్డి, రాష్ట్ర ఎస్సీ డిపార్ట్మెంట్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉదండి మల్లికార్జున రావు, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు, కనిగిరి నియోజకవర్గ పార్టీ సమన్వయకర్త దేవరపల్లి సుబ్బారెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు షేక్ రసూల్, పార్టీ సీనియర్ నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి బొడ్డు సతీష్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పైనం మధు, మైనార్టీ నాయకులు షేక్ గౌస్ మొహిద్దిన్, షేక్ వలి, ప్రసాద్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మొగుళ్ళూరు ప్రజల దాహార్తిని తీర్చాలి : సిపిఎం ప్రజాపోరు డిమాండ్

గుడ్లూరు మేజర్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వ విధానాల నిరసిస్తూ ప్రజా సమస్యలు పరిష్కారం చేయాలని సిపిఎం తలపెట్టిన ప్రజా పోరు మండలంలో నాలుగవ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మొగుళ్లూరు గ్రామంలో, ఎస్సీ, ఎస్టి పేటలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మోగుల్లూరు గ్రామ ప్రజలు సిపిఎం ప్రజా పోరు నాయకులకు తమ కాలనీలో ఉన్న పలు రకాల సమస్యలను వారికి విన్నవించారు. అందులో భాగంగా వారికి, గత నెల రోజుల నుండి మంచినీటి మోటార్లు చెడిపోయిన కారణంగా, త్రాగడానికి గుక్కెడు నీళ్ల లేక ఇబ్బందులు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అలానే కరెంటు దీపాలు వెలగడం లేదు, సైడ్ కాలువలు లేని కారణంగా ఇండ్లలో మురుగు నీరు చేరి దోమలు స్వైర విహారం చేస్తున్నాయని, ఆవేదన వ్యక్తం చేశారు. బస్టాండ్ సెంటర్లో



కరెంట్ కోసం స్థంభం శిథిలమై కూలెందుకు సిద్ధంగా ఉందని, దీని మీద అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న పట్టించుకున్న పాపాలు పోలేదని వాళ్లు సిపిఎం నాయకులకు తెలిపారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ, మోగుల్లూరు గ్రామానికి వెంటనే బోర్లు రిపేర్ చేసి మంచినీళ్లు ఇచ్చి ప్రజల దాహార్తి తీర్చాలని, కరెంట్ దీపాలు వెలిగించాలని, వెంటనే స్తంభం తీసేసి కొత్త స్తంభం వేయా లని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. లేకుంటే నవంబర్ 14వ తేదీన గుడ్లూరు మండల కార్యాలయం దగ్గర పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఇందులో ప్రజలంతా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు దా మా కృష్ణయ్య పాలకుర్తి నాగేశ్వరరావు, కొప్పోలు నారాయణ, గ్రామస్తులు రేణుమాల వెంకటేశ్వర్లు గౌడ్ పేరు మహేశ్వరరావు, కొమరగిరి అంకయ్య కొమరగిరి అన్నపూర్ణ తదితరులు పాల్గొన్నారు.



# ఏపిలో కూడా చంద్రబాబు కులగణన జరపాలి

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్లో కూడా కుల గణన జరపాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్రఅధ్యక్షులు నీలం నాగేంద్రరావు డిమాండ్ చేశారు. సోమవారం ఒంగోలులోని తన కార్యాల యంలో నీలం నాగేంద్ర మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా నాగేంద్ర మాట్లాడుతూ నవంబర్ 6నుంచి తెలంగాణ లో కుల గణన జరగటం అభినందనీయమన్నారు. బ్రిటీష్ ప్రభుత్వం అధికారంలో ఉండగా 1931లో కుల గణన చేపట్టారన్నారు. స్వాతంత్రం వచ్చాక ప్రతి పది సంవత్సరాలకు ఒకసారి జనగణన చేస్తూ వచ్చార న్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లకు జనగణన కాదని ప్రాతిపదిక కారాదన్నారు. కుల గణన ద్వారానే జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను అమలు చేయాలన్నారు. జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారా దేశంలో విద్య, సాంకేతిక రంగాలలో విపరీతమైన అభివృద్ధి చోటు చేసు కుంటుందని నాగేంద్ర అభిప్రాయపడ్డారు. కులం లేని పాశ్చాత్య దేశాల్లో ప్రతి ఒక్కరికి అవకాశం కల్పించడం ద్వారా, దేశాభివృద్ధిలో ప్రజల్ని భాగస్తుల్ని చేస్తున్నార న్నారు. కేంద్ర ప్రభుత్వం సంచార కులాలను గుర్తించినప్పటికీ వాటి అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక తీసుకోలేదన్నారు. దేశంలో అగ్రకులాల జనాభా ఎంతో ఎవరికీ తెలియదని, వీరిలో పేదల సంఖ్య ఎంత అనే సమాచారం ప్రభుత్వం వద్ద కూడా లేదని, కానీ మోడీ ప్రభుత్వం అగ్రకులాల్లోని పేదలకు ఈ డబ్ల్యు ఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్ కట్టబెట్టిందన్నారు. ఈ దేశంలో కులం మతం ఉండాలని కోరుకునే కులతత్వ మతతత్వ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కులగణనకు అంగీకరించేలా ప్రజలు ఒత్తిడి పెంచాలన్నారు.

## అర్జీదారుల్లో ఆనందం నింపాలి

### 'స్పందన'లో కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అధికారులకు ఆదేశం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలపై జిల్లా అధికారులు తక్షణమే స్పందించి, సకాలంలో నాణ్యమైన పరిష్కారం చూపాలని జిల్లా కలెక్టర్ ఏ. తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్‌లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వ హించిన 'ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్ర్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లోకేశ్వర రావు, వర కుమార్ల తో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా మాట్లాడుతూ జిల్లాలోని సుదూర ప్రాంతాల నుండి తమ సమస్యలు పరిష్కారం అవుతాయని ఎంతో ఆశతో అర్జీదారులు వస్తారని, వచ్చిన సమస్యలను అర్జీదారుడు సంతృప్తిచెందేలా సమస్యలను నిర్ణీత గడువులోపు పరిష్కరించాలని అన్ని శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో బి. చిరంజీవి, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ పిడి వసుంధర, డ్వామా పిడి జోసఫ్ కుమార్, ఐసిడిఎస్ పిడి మాధురి, డిపిఓ వెంకట నాయుడు, డిఎంఅండ్‌హెచ్ఓ డా. సురేష్ కుమార్, పశుసంవర్ధక శాఖ జెడి డా. బేబి రాణి, సిపిఓ వేంకటేశ్వర రావు, జిల్లా రిజిస్ట్రార్ బాలాంజనేయులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ చైర్మన్‌కు శుభాకాంక్షలు తెలిపిన టిడిపి నాయకులు

ఉలవపాడు మేజర్ న్యూస్: రాష్ట్ర గ్రంథా లయ చైర్మన్ గోనుగుంట్ల కోటేశ్వరరావుకు మండల టిడిపి నాయకులు మంగళగిరి పార్టీ కార్యాల యంలో కలిసి సోమ వారం శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ ఛైర్మన్‌గా కోటేశ్వరరావు ఎంపికైన సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ నాయకులు మానం శ్రీనివాసరావు, పొడమేకల వెంక టే శ్వర్లు, వెలిచర్ల గిరి, ఒంటేల వెంగళరావు కలిసి చైర్మన్‌ని శాలు వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## ఎన్ఆర్ఈజీసి సిబ్బంది పై కత్తితో దాడి ఇరువురికి గాయాలు

### దాడికి పాల్పడిన టెక్నికల్ అసిస్టెంట్ స్టేషన్లో లొంగుబాటు

చీరాల, మేజర్‌న్యూస్: ఎన్ఆర్ ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ కోట రాజేంద్ర పౌల్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఎన్ఆర్ఈజీఎస్ కార్యాలయంలో చోటుచేసుకుంది. ఈ దాడిలో ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో బుల్లయ్య, కంప్యూటర్ ఆపరేటర్ ఖాదర్ మో హిద్దిన్ గాయపడగా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. దాడికి పాల్పడిన టెక్ని కల్ అసిస్టెంట్ రాజేంద్ర కత్తిని పడేసి పోలీస్‌స్టేషన్‌లో లొంగిపోయాడు. పోలీసులు అతను అదుపులో తీసు కొని విచారిస్తున్నారు. అదృష్టవ శాత్తు చిన్న గాయాలతో ఇరువురు బయటపడ్డారు. బాధితులు స్టేషన్లో ఫిర్యాదు చేశారు.



## సముద్రతీర ప్రాంతాలపై విద్యార్థులకు అవగాహన



ఉలవపాడు మేజర్‌న్యూస్: మండలంలోని రామాయపట్నం కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ సి.ఐ జి శివన్నారాయణ,ఎస్ఐ షేక్ మస్తాన్ షరీఫ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ స్మగ్లింగ్,మానవుల అక్రమ రవాణా, టెర్రరిస్ట్ దాడులు, సముద్రం ద్వారా అక్రమ రవాణా, మాదక ద్రవ్యాలు,మత్తు పదార్థాలు, అక్రమ ఆయుధాలు,అక్రమ వస్తువు రవాణా గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు.ప్రాణ రక్షణ పరికరాలు ఐనా లైప్ బాయ్, లైఫ్ జాకెట్ పరికరాలను ప్రాణాలను రక్షించే సమయంలో వాటిని ఏ విధంగా ఉపయోగించాలో వివరించారు. కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ విధులు,జాతీయ భద్రత విషయంలో వారికి ఉన్న ప్రాముఖ్యతను గురించి తెలిపారు. ఈ కార్యక్రమంలో కోస్టల్ సిబ్బంది,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె జీవన్ కుమార్,ఉపాధ్యాయులు సుధాకర్, శ్రీను, సంపత్, వెంకట్, ఆనంద్, ఉమాదేవి, ప్రసన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలి

### ఆర్డీఓకు ఎస్ ఎమ్ సి చైర్మన్ వినతి



కనిగిరి, మేజర్‌న్యూస్: మోడల్‌స్కూల్‌లో 10వ తరగతి, ఇంటర్ మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ప్రభుత్వం సాయంత్రం 4 నుండి 5 గంటల వరకు స్టడీ అవర్స్ నిర్వహిస్తున్న దృష్ట్యా ప్రత్యేక బస్సు నడపాలని మోడల్ స్కూల్ చైర్మన్ పి మోహన్ ఆర్డీఓ కేశవర్ధన్ రెడ్డి కి సోమవారం వినతి పత్రం అందజేశారు .స్టడీ అవర్స్ సమయం పూర్తయ్యాక విద్యార్థులు ఇంటికి చేరుకోవడానికి విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆసమయంలో బస్సు నడపాలని ఆర్టీసి డీఎంకు అర్జీ ద్వారా ఫోన్ ద్వారా విన్నవించుకున్న పట్టించుకోవడం లేదని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఉన్నతాధికారులు స్పందించి విద్యార్థులు సౌకర్యార్థం బస్సు నడపాలని కోరారు.

## డిప్యూటి సిఎం మాటలకు ఏపి ప్రభుత్వ గెజిటెడ్ అధికారుల ఫోరం హర్షం

ఒంగోలు, మేజర్‌న్యూస్: అధికారులకు అండగా ఉంటానని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మాటలకు ఏపి ప్రభుత్వ గెజిటెడ్ అధికారుల ఫోరం హర్షం వ్యక్తం చేసింది. అధికారులపై ఎటువంటి కక్ష్య సాధింపులకు ఎవ్వరు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, అలాగే అధికారులపై గీతపడ్డా, ఒప్పుకోనని భరోసా కల్పించి, అండగా నిలబడతానని హామీ ఇచ్చిన డిప్యూటి సీఎం పవన్ కళ్యాణ్‌కి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గెజిటెడ్ ఆఫీసర్స్ ఫోరం అధ్యక్షుడు డాక్టర్ అప్పారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వినుకొండ రాజారావు, ఉపాధ్యక్షులు షేక్. యాసిన్, కార్యవర్గ సభ్యులు డాక్టర్ సిద్దార్థ, వి. సురేంద్ర, ఆర్. శ్రీనివాసులు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, అభయం ఇచ్చిన విధానంపై హర్షం వ్యక్తంచేశారు.